quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే www.quicktodaynews.com తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 242 | శనివారం, మే 25 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

### 2047 నాటికి

# వికసిత్ భారత్

**- లక్ష్యాన్ని సాధిస్తాననే పూర్తి విశ్వాసం ఉంది - 24 గంటలు పని చేసేలా దేవుడు నన్ను నియమించాడు - జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్రమోదీ**

**న్యూఢిల్లీ,మే24(క్విక్ టుడే) :** సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీలో కొత్త చర్చ మొదలైంది. మోదీ తర్వాత నెక్స్ట్ ప్రధాని ఎవరు? ఒకవేళ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే.. పార్టీ నిబంధనల ప్రకారం మరో ఏడాది మాత్రమే మోదీ ఆ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఎవరు? అమిత్ షా లేక మరెవరైనా ఉన్నారా? ఇదే చర్చ జాతీయస్థాయిలో కొనసాగుతోంది. బీజేపీలో ప్రస్తుత నేతకు వయసు అయిపోయిందని , ఏడాది తర్వాత రిటైర్మెంట్ కావచ్చని ప్రత్యర్థి పార్టీలు కామెంట్స్ చేస్తున్నాయి. ఈ ప్రచారానికి తనదైన శైలిలో ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు ప్రధాని నరేంద్రమోదీ. ప్రత్యేక కార్య సాధన కోసం భవవంతుడు తనను పంపించాడని చెప్పుకొచ్చారు. లక్ష్యసాధన కోసం 2047 వరకు 24 గంటలు పని చేసేలా దేవుడు తనను నియమించాడని భావిస్తున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. ఈ యవ్వారంపై సొంత పార్టీలో జరుగుతున్న చర్చ, అటు విపక్షాలకు కౌంటరిచ్చేశారు మోదీ. ఇటీవల ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. దేవుడు తనకు మార్గం చూపించాడని, శక్తి ఇస్తున్నాడని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిస్తాననే పూర్తి విశ్వాసం ఉందన్నారు. అప్పటివరకు దేవుడు తనను వెనక్కి పిలవడని అనుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలో ఇక్కడ తప్ప మరెక్కడా తనకు చోటు లేదని వ్యాఖ్యానించారు ప్రధాని మోదీ. మోదీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పద్ధతిని తీసుకొచ్చారు. 75 ఏళ్లు నిండిన వారు రాజకీయాల నుంచి రిటైర్మెంట్ ఇవ్వాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఎల్‌కే



అద్వానీ, మురళీ మనోహర్‌జోషి, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్పతోపాటు మరికొందరు నేతలు రాజకీయాలకు దూరమయ్యారు. ఈ లెక్కన మరో ఏడాదితో మోదీ రిటైర్మెంట్ సమయం వచ్చేసింది. ఈ విషయాన్ని సొంత పార్టీలోని నేతలు చర్చించుకోవడం మొదలైంది. మోదీ తర్వాత అమిత్ షాతోపాటు పలువురు నేతలు ఆయన కుర్చీ కోసం మిగతా 2లో...

### నేడు ఆరో దశ ఎన్నికలకు

# సర్వం సిద్ధం

**- 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్**
**- 58 నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలు**



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శనివారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తంగా 58 నియోజక వర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి.

ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢిల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జారండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

### జైలు నుంచి పోటీ చేసినా

# 70 సీట్లు గెలుస్తాం

**- బీజేపీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సవాల్**




**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీజేపీకి సవాల్ విసిరారు. తమ పార్టీ ఎమ్మెల్యేలందరినీ జైల్లో నిర్భంధించి ఎన్నికలు జరపాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వరకూ తాను జైల్లో ఉన్నా ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలోని మొత్తం సీట్లను గెలుచుకుంటుందని తెలిపారు. ఓ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలు అమాయకులని బీజేపీ నేతలు భావిస్తున్నారని తెలిపారు. బీజేపీకి ఢిల్లీ ప్రజలే దీటుగా బదులిస్తారని పేర్కొన్నారు. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి జైలు పాలైనా సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించగా తాను ఒక వేళ రాజీనామా చేస్తే తర్వాత మోదీ బెంగాళ్ లో మమతా బెనర్జీ, తమిళనాడులో ఎంకే స్టాలిన్, కేరళలో పినరాయి విజయన్ ఇలా విపక్ష సీఎంలను టార్గెట్ చేస్తారని సమాధానం ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లో ఉన్నా తన భార్య ఎన్నికల్లో పోటీ చేయదని స్పష్టం చేశారు.

### నన్ను మంత్రిగా చూసి కొందరు

# ఓర్చుకోలేకపోతున్నారు

**- మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్,మే24(క్విక్ టుడే) :** పెంపుడు మనుషులను పెట్టుకుని బీఆర్ఎస్ వాళ్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. తీన్మార్ మల్లన్న పై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి జైల్లోకి పంపిందన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. వందల కోట్లు ఖర్చుపెట్టి ఆరోజు నన్ను ఎమ్మె

మిగతా 2లో...

### ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని

# కాపాడేందుకే ఎన్నికలు

**- అలోచించి ఓటు వేయాలని ఢిల్లీ ప్రజలకు సోనియా పిలుపు**



**న్యూఢిల్లీ,మే24(క్విక్ టుడే) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 58 సీట్లకు ఆరో విడత పోలింగ్ శనివారం జరగనుంది. ఆరు రాష్ట్రాలతోపాటు రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నాయి. ముఖ్యంగా ఢిల్లీ ఓటర్లు ఈసారి ఎటువైపు మొగ్గు చూపుతారోన న్నది ఆసక్తి రాజకీయ పార్టీల్లో నెలకొంది. ఢిల్లీలో మొత్తం ఏడు సీట్లు ఉన్నాయి. అన్నింటిలోనూ బీజేపీ పోటీ చేస్తుండగా, కూటమి తరపున ఆప్ నాలుగు, కాంగ్రెస్ మూడు చోట్ల బరిలోకి దిగాయి. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో మిగతా 2లో...

### నిజాలు బయటపెడితే

# కేసులా...

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కెటిఆర్ - ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం**



**హైదరాబాద్,మే24(క్విక్ టుడే) :** నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు మిగతా 2లో...

### కవిత బెయిల్‌పై విచారణ..

# సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ,మే24(క్విక్ టుడే) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసులో



వాదనలను సోమవారానికి వాయిదా వేసింది ధర్మాసనం. ఈడీ అరెస్ట్ చేసిన విధానం.. కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత తరపున న్యాయవాది కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐ ని హైకోర్టు ఆదేశించింది. సోమవారం నాడు రెండు కేసుల్లో కవిత తరపున వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం సూచించింది. మంగళవారం నాడు ఈడీ, సీబీఐ వాదనలు వింటామన్నారు మిగతా 2లో...

### తెలంగాణ అవతరణ వేడుకలకు

# ఇసి అనుమతి

**ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు - అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సిఎస్**

**హైదరాబాద్,మే24(క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించనున్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల





### బస్సు తప్పా

# అన్ని పథకాలు తుస్సే

**- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అన్నీ అబద్దాలే**
**- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు**

వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

## కవిత బెయిల్‌పై విచారణ..

న్యాయమూర్తి. అనంతరం కవిత బెయిల్ పిటిషన్లపై విచారణను సోమవారానికి వాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. కాగా, సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై శనివారం నాడు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తామని సీబీఐ తరపు న్యాయవాది తెలిపారు.

## నిజాలు బయటపెడితే

తప్పుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు.

మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నిం చారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతు దారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పంది ంచారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవి గుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.

## తెలంగాణ అవతరణ వేడుకలకు

అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలంగాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మానించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు.

## దేవుడు తనను వెనక్కి పిలవడు

పోటీ పడుతున్నట్లు ఢిల్లీ సర్కిల్స్‌లో వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో ఆయా వార్తలకు ప్రధాని మోదీ ఈ విధంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. యూపీలోని ఎన్నికల సభలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. బీజేపీ లో పెద్దవాళ్లకు రిటైర్‌మెంట్ వయసు దగ్గరకు వచ్చిందని మహా అంటే ఏడాది మాత్రమే ఉంటారన్నారు. దీని తర్వాత ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ వయసును ఉద్దేశించి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు 77 ఏళ్లు వచ్చాయని, అనేక సమస్యలు వెంటాడుతాయని, రాజకీయాల నుంచి తప్పుకుంటే బాగుంటుందని ఒడిషా ప్రచారంలో చెప్పుకొచ్చారు. దానికి కాంగ్రెస్ పార్టీ నుంచి కౌంటర్లు పడిపోయాయి. మోదీ తర్వాత ఆ కుర్చీ కోసం అమిత్‌షా పోటీ పడుతున్నారని చిదంబరం తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ఎన్నికల వేళ జరుగుతున్న ఈ తరహా ప్రచారానికి ప్రధాని మోదీ తనదైనశైలిలో ఫుల్‌స్టాప్ పెట్టారని అంటున్నారు. మరి బీజేపీలో మిగతా నేతల మాటేంటన్నది కొత్త సమస్య.

కాగా.. ప్రధాని మోడీ శుక్రవారం హిమాచల్‌ప్రదేశ్ మండీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా చివరి విడతలో జూన్ 1న మండీ నియోజకవర్గానికి పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా మండీలో ప్రధాని మోడీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండి బీజేపీ అభ్యర్థి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్%శా% ప్రధానికి గులాబీ పువ్వుతో స్వాగతం పలికారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలు షేర్ చేశారు. ప్రధాని మోడీ స్టేజ్ మీదకు రాగానే కంగనా రనౌత్ నమస్కారం చేసి ఎర్ర గులాబీని అందజేశారు. సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తూ%శా% మండీకి స్వాగతం అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఇక కంగనా రనౌత్ క్రీమ్ చీరతో హిమాచలీ టోపీని ధరించారు. ఇక ఈ కార్యక్రమానికి స్థానికులు భారీగా తరలివచ్చినట్లు కంగనా ఫొటోలు పంచుకున్నారు. ఈ పోస్ట్‌పై ఓ అభిమాని చాలా అద్భుతం అని వ్యాఖ్యానించారు.

## నన్ను మంత్రిగా చూసి కొందరు ఓర్చుకోలేకపోతున్నారు

ల్యేగా గెలవకుండా చేయాలని ప్రయత్నం చేశారన్నారు. ఈరోజు తీన్మార్ మల్లన్న పై కూడా అలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఆదివాస బిడ్డనైన నన్ను మంత్రిగా చూసి కొంతమంది ఓర్చుకోలేకపోతున్నారన్నారు. మొదటి విడుతగా సన్న బియ్యానికి 500 రూపాయలు బోనస్ ప్రోత్సాహకంగా ప్రకటించామని తెలిపారు. దొడ్డు వడ్లను కొనమని ఏ ఒక్క సందర్భంలో అనలేదని స్పష్టం చేశారు. తినడానికి ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొంటుందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫస్ట్ తారీకు రాగానే అందరికీ జీతాలు ఇస్తున్నామని వెల్లడించారు. రైతుల సమస్యలను, నిరుద్యోగుల సమస్యలు ప్రతి ఒక్కటి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాగా.. ఉమ్మడి నల్గొండ- ఖమ్మం -వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఉప ఎన్నికల్లో చింతపండు నవీన్ గారిని బలపరుస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ లు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల పట్టభద్రులు తప్పకుండా సీపీఎస్ రద్దు -పాత పెన్షన్ పునరుద్ధరణ కృషి చేసే మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న తప్పకుండా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు

**హైదరాబాద్,మే24**: నాలుగు నెలలోనే కాంగ్రెస్ మోసం బయట పడింది మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ.. బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అన్ని అబద్ధాలే అన్నారు. కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కరెంటు 24 గంటలు ఇస్తే.. ఇప్పుడు 14గంటలు మాత్రమే వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం రూ.100కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ రూ.100 రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. అబద్దాలు, మోసాలు, ఉన్న పథకాలు ఊదరగొట్టటం తప్పా.. కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు. తమ్మినేని వీరభద్రం తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపడం ముదిగొండ అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ అన్నారు. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న.. ఏ రోజైన పేద విద్యార్థుల కోసం మాట్లాడలేదన్నారు. 56 కేసులున్న తీన్మార్ మల్లన్న పట్టభద్రులగా ఎన్నుకుంటారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండరు లేదు.. తనను గెలిపిస్తే నిరుద్యోగుల, ఉద్యోగుల పట్ల ప్రశ్నించే గోతుకకై పోరాడుతా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 46 ఎందుకు రద్దు చేయడం లేదని.. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే నా జీతంతో పేద విద్యార్థుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామం, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఎన్నికలు

గెలిచిన అభ్యర్థులను ఈసారి బీజేపీ మార్చేసింది. కాకపోతే ఢిల్లీ ఓటర్ల తీర్పు విభిన్నంగా ఉంటుంది. 2019లో బీజేపీకి విజయాన్ని కూడబెట్టిన హస్తిన ఓటర్లు, మరుసటి ఏడాది ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఆప్ వైపు మొగ్గు చూపారు. ఈసారి అక్కడ ఎన్నికల ఉత్కంఠబరితంగా సాగుతున్నాయి. సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, బెయిల్‌పై ఆయన రావడం ఒక ఎత్తయితే, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది ఒకరు ఎంపీ స్వాతిమాలీవాల్‌పై దాడి చేయడం వంటి ఘటనలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి. ఇదిలావుండగా ఢిల్లీ ఓటర్లను ఉద్దేశించి కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడిన వీడియోను ఆ పార్టీ విడుదల చేసింది. ప్రజాస్వామం, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎన్నికలు చాలా ముఖ్యమైవని గుర్తు చేశారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తారాస్థాయికి చేరాయని వివరించారు. ఈ పోరాటంలో ప్రజలు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.














# శ్రీకృష్ణ సేవలు మరువలేనివి : మద్దెల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 24(క్విక్ టుడే):** జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అకాల మరణం చెందిన పోలూరు శ్రీకృష్ణ దశదినకర్మ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం పాల్గొని శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అందరితో మంచిగా ఉండే శ్రీకృష్ణ అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు దివంగత శ్రీకృష్ణ సతీమణి లక్ష్మీ ప్రసన్న కుమారి అమెరికా నుండి వచ్చిన కుమారుడు గణేష్ పవన్ సాయి జిల్లా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్
ఉపాధ్యాయ నాయకుడు డి.సుధాకర్ జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసన్న రాణి, కార్యాలయ సూపర్డెంట్ శ్రీనివాసరావు రిటైర్డ్ ఎంపీడీవో వెంకటపతి రాజు పంచాయతీరాజ్ మినిస్ట్రీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాజేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 24(క్విక్ టుడే):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకై శుక్రవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ప్రతి ఉద్యోగిని సభ్యులు స్వయంగా కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుతోనే ఉద్యోగుల ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. చట్టసభల్లో ప్రశ్నించే తత్వం మల్లన్నకు పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. ప్రశ్నించే వ్యక్తినే చట్టసభల్లోకి పంపిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ బిజెపి అభ్యర్థుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. స్వచ్ఛమైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని రియాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం కొత్తగూడెం ఇంచార్జ్ తాటిపల్లి శ్రావణ్ కో కన్వీనర్ అజయ్ సభ్యులు బండి రాజ్ గౌడ్ జూలూరి రఘుమాచారి తదితరులు పాల్గొన్నారు.

# బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేధం

## కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 24(క్విక్ టుడే):** ఈనెల 25 వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ ఎం ఎస్ లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు.
ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆయా రాజకీయ పార్టీలు అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల కోరారు.

# బొగ్గు రంగంలో పరస్పర సహకారం అవసరం

**బొగ్గు రంగంలో పరస్పర సహకారం అవసరం**
**సింగరేణి డైరక్టర్స్ తో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ భేటీ**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 24(క్విక్ టుడే):**
సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో( 2029-30 ఆర్థిక సంవత్సరం లోపు) 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ తో సంస్థ డైరక్టర్ (ఆపరేషన్స్ అండ్ పర్సనల్) ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరక్టర్ (పి అండ్ పి)జి.వెంకటేశ్వరరెడ్డి, డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావులు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి డైరక్టర్స్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం ఏరియాల వారీగా ఉన్న ఉపరితల భూగర్భ గనుల గురించి ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి రవాణా టర్నోవర్ సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా దేశంలో బొగ్గు రంగంలో అమలవుతున్న సాంకేతికతను వ్యాపార అవకాశాలను తెలుసుకోవటానికి మైనింగ్ రక్షణ సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానాన్ని పరస్పరం సహాయం అందించుకోవటానికి ఆస్ట్రేలియాలో పర్యటించాలని ఆహ్వానించారు. అలాగే మైనింగ్ రంగంలో నూతన సాంకేతికతలపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిఎం(ఆర్ అండ్ డి) ఎస్డి ఎం.సుభాని, జిఎం(సిపిపి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ)కే.గురవయ్య, జిఎం(ఎఫ్ అండ్ఏ) ఎం.సుబ్బారావు, జిఎం(సోలార్) జిఎస్ జానకి రామ్, జిఎం(ట్రాన్స్పోర్ట్) జగన్ మోహన్, జిఎం(ఈ అండ్ ఎం) డివిఎస్ సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెమ్ రాజు, జిఎం(ఐటి) రామ్ కుమార్ రావు, ఇతర జిఎంలు అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 24(క్విక్ టుడే):** పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శుక్రవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3వ తేదీ నుండి జూన్ 13 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని144 సెక్షన్ అమలు చేయాలని విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలాగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. 1612 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్ ఆఫీసర్లు 06 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 06 ఇన్విజిలేటర్స్ 83 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 02 నియమించినట్లు తెలిపారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రాల వివరాలు...**
జడ్పీఎస్ఎస్ ఆనందఖని ఓల్డ్ కొత్తగూడెం, జిహెచ్ఎస్ ఓల్డ్ కొత్తగూడెం, బూడిదగడ్డ కొత్తగూడెం, ఎయిడెడ్ ఎస్సి హై స్కూల్ ఇల్లందు, జడ్పీస్ స్కూల్ పాల్వంచ, ఎస్సీహెచ్ఎస్ ప్రకాష్ వాన కాలనీ మణుగూరు, ఎస్ ఎన్ ఎం జడ్ పి హై స్కూల్ కొర్రాజులగుట్ట భద్రాచలం కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఏసీజిఈ ఎస్.మాధవరావు-8919279238
సెక్షన్ క్లర్స్, టీజేఎస్వి ప్రసాద్ -9701842606, కే.నవీన్-9705547915 ఈ హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించి తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, జిల్లా విద్యాధికారి అధికారి వెంకటేశ్వరాచారి, జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారామెడికల్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

**- కాలేజీ చైర్మన్ పై బాధితుల దాడి**
**- కాలేజీ ముందు విద్యార్థి సంఘాల ఆందోళన**
**- బాధితులకు పోలీసులకు మధ్య తోపులాట**







**భద్రాచలం మే, 24 క్విక్ టు డే న్యూస్ :** భద్రాచలం కూనవరం రోడ్డు ప్రాంతంలోని ప్రముఖ పారామెడికల్ కాలేజీ లో నర్సింగ్ విద్యార్థిని కారుణ్య తీవ్ర గాయాలతో అనుమానాస్పదంగా మృతి చెందడం పట్టణంలో దావాణంల వ్యాపించింది. అలాగే పట్టణంలో విద్యార్థిని మృతి చర్చ నీ అంశంగా మారింది. కాలేజీ క్యాంప్ లో తీవ్ర గాయాలు రక్తస్రావంతో పడి ఉన్న నర్సింగ్ విద్యార్థిని కారుణ్యని గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ ఆసపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించడం ఆ వెంటనే వైద్యులు మరణించిందని ధ్రువీకరించడం అనుమానాలకు దారితీస్తుంది. మృతదేహంపై తీవ్ర గాయాలు ఉండడం, రక్తస్రావం జరగడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గతంలో కూడా రెండు మార్లు ఇదే పారామెడికల్ కాలేజీలో ఇద్దరు విద్యార్థులు అనుమానాస్పదంతో మరణించిన దాఖలాలు ఉన్నాయని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. అయితే కాలేజీ చైర్మన్ పలుకుబడిని ఉపయోగించి అధికారులను రాజకీయ నాయకులను అన్ని విధాలుగా సెటిల్మెంట్ చేసుకొని ఆ కేసుల గుండా బయటపడ్డారని తెలుస్తుంది. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య శరీరంపై కనిపిస్తున్న గాయాలను దాచిపెడుతున్న అధికారులు సంఘటనపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తు మృతురాలి బంధువులు, విద్యార్థి సంఘాలు కాలేజీ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు ఈ క్రమంలో కాలేజీ చైర్మన్ పై దాడులు జరిగినట్లు సమాచారం. కారుణ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యులు వివరాల ప్రకారం పోస్టుమార్టం జరిగిన తర్వాత మృతురాలి గురించి ఎలా మరణించింది అనే దానిపై రిపోర్టు ద్వారా తెలుస్తుందని చెప్పారు.
ఏది ఏమైనా నర్సింగ్ విద్యార్థిని కారుణ్య మరణం తీవ్ర అనుమానాలకు దారితీస్తుందన్న వాస్తవం కనిపిస్తోంది పోస్టుమార్టం నివేదిక వల్ల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మేడిగడ్డను సందర్శించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మే24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించ నున్నారు. వచ్చేవారం ఆయన పర్యటన ఉండనుంది. ఏ రోజున సీఎం విజిట్ చేస్తారనేది రెండు రోజుల్లో తెలియనుంది. ఈ టూర్‌లో భాగంగా ఏ మేరకు డ్యామేజ్ అయ్యింది, పనులకు ఎంతకాలం పడుతుందని అనేదానిపై ఓ అంచనాకు రానున్నారు.

తాజాగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ మరమ్మతులను వేగం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం సచివాలయంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, సీడబ్ల్యూసీ ఇంజనీర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ పునరుద్దరణ పనులపై ఇటీవల జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా పనులు కొనసాగించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చేలోగా తాత్కాలిక పనులను పూర్తి చేయాలని సూచన చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

అదే సమయంలో అటు అన్నారం, సుందిళ్ల వద్ద పనులను చేపట్టాలన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని అధికారులను కోరారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చేవారం మేడిగడ్డ బ్యారేజ్‌ని సందర్శిస్తారని చెప్పుకొచ్చారు. ఇదిలా వుండగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు సూచనలు, సలహాలు అందించేందుకు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన కమిటీని నీరుపారుదల శాఖ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఆయా ప్రాజెక్టులను సందర్శించి సమగ్ర అధ్యయనం చేశాక కమిషన్‌కు నివేదిక ఇవ్వనుంది. ఇదిలావుండగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద మళ్లీ ప్రకంపనలు వచ్చాయి. కుంగిన ఏడో బ్లాకులోని 16వ నెంబరు గేటును ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నించారు.అయితే బ్యారేజీ కింద నుంచి భారీగా ధ్వనులు రావడంతో వెంటనే ఆ పనులను నిలిపివేశారు. అక్కడి సెన్సార్లు సైతం శబ్దాలను గుర్తించి అలర్ట్ చేశాయి. దీంతో బ్యారేజీ పెను ప్రమాదానికి లోనయ్యే అవకాశముందని ఆ శాఖ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ఎపిలో ప్రజాస్వామ్యం అపహాస్యం

## - పిన్నెల్లి వ్యవహారంతో ఎపి పరువు గంగపాలు - ఎన్నికలకు ముందు రాష్ట్రపతి పాలనే శరణ్యం

**అమరావతి,మే24:** ఒక్క అవకాశం ఇవ్వాలని..ఒక్కసారి అధికారం ఇస్తే.. అంటూ చేసిన ప్రకటన వెనక ఉన్న కుట్రలు, కుతంత్రాలు ఎంత దారుణంగా ఉంటాయో ఎపిలో పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల్లో హింసను సృష్టించడం చూశాం. అధికారంలో ఉంటే ఎలా దాడులు చేయవచ్చు.. ఎలా దోచుకోవచ్చో చూశాం. అభివృద్ది అన్నది లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైకాపా తీరుతో ఎపి నష్టపోవడం ఖాయం. ఇప్పటికే అభివృద్ది వెనక్కి పోయింది. రాజధాని లేకుండా పోయింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగేందుకు అవకాశం లేకుండా చేశారు. దీనిని బట్టి ఎన్నికలకు ముందు ఏ రాష్ట్రంలో అయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలి. అధికార యంత్రాంగాన్ని కేంద్రం ఆధీనంలోకి తీసుకోవాలి. అధికారంలో ఉండడం వల్ల ఎన్ని అరచకాలు చేయవచ్చో వైకాపా నిరూపించింది. ఈ క్రమంలో కేంద్రం చట్టం తీసుకుని రావాలి. ఎన్నికలకు ముందు రాష్ట్రప్రభుత్వాలు మనుగడలో లేకుండా చేయాలి. అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి. అధికారులు చెప్పినట్లు వింటారు. కానీ ఎపిలో అధికారులు , పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాయడం వల్ల ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. ఎమ్మెల్యేనే పోలింగ్ బూత్‌లో చొరబడి ఈవీఎంను పగలగొట్టడం.. దానికి సంబంధించిన వీడియో బయటకు రావడం దారుణమైన ఘటనగా చెప్పుకోవాలి. దీనికి అధికార పక్షమైన వైకాపా సాధానం ఇచ్చుకోవాలి. ఆ ఎమమెల్యేపై చర్య తీసుకోవాలి. ఈ వ్యవహారాన్ని సమర్థించుకోవడం సరికాదు. పోలింగ్ జరిగిన రోజు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎంను పగలగొట్టడమే కాకుండా బయటకు వచ్చి సాగించిన హింసాకాండకు సమాధానం ఇచ్చుకోవాలి. దీనికి



సంబంధించిన వీడియో ఫుటేజీ ప్రజల్లోలోకి రావడంతో అసలు నిజ స్వరూపం తెలిసింది. ఆ తర్వాతనే ఈసీ ఆదేశాలతో ఆయనను పోలీసులు అరెస్టు చేయబోతే.. కనిపించ కుండా పోవడంపై అనుమానాలు మరింత బలపడ్డాయి. ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ పార్టీ ఇరకాటంలో పడిపోయిందనే చెప్పాలి. తమ ఎమ్మెల్యే వ్యవహారాన్ని సమర్థించుకునే ప్రయత్నాల్లో ఉక్కిరిబిక్కిరవుతోంది. చంద్రగిరిలో తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటన నుంచి ప్రజల దృష్టిని మరల్చే ఎత్తుగడతో ఆ నియోజకవర్గంలో కొన్ని బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని వైకాపా నేతలు కోరడం చర్చనీయాశంగా మారింది. ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే..దాన్ని కప్పిపుచ్చుకునేందుకు రకరకాల వాదనలను తెరపైకి తెస్తోంది. వీడియోలో ఉన్న విషయాన్ని చర్చ నుంచి పక్కకు నెట్టేందుకు అసలు ఆ వీడియో ఎక్కడి నుంచి బయటకు వచ్చిందంటూ ఆ పార్టీ నాయకులు కొత్త పల్లవిని ఎత్తుకున్నారు. ఒక ఎమ్మెల్యే ఈవీఎంను ధ్వంసం చేయడం సరైందా కాదా అనే విషయంలోకి వెళ్లకుండా.. సంబంధం లేని వాదనలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. పిన్నెల్లి వెళ్లిన బూత్‌లోనే కాదు, ఇతర ప్రాంతాల్లోనూ ఈవీఎంలు ధ్వంసమయ్యాయని, వాటికి సంబంధించిన వీడియోలు బయటకు ఎందుకు రావడం లేదంటూ వైకాపా నాయకులు అడ్డంగా వాదిస్తున్నారు.మాచర్ల, సత్తెనపల్లి,గురజాల, నరసరావుపేట, పొన్నూరు, చంద్రగిరి, బాపట్ల, మార్కాపురం, కుప్పం, గంగాధర నెల్లూరు, టెక్కలి, అమలాపురం, ఉరవకొండ, వేమూరు, రాయచోటి, జగ్గయ్యపేట తదితర నియోజకవర్గాల్లోని వివిధ పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహిం చాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వైకాపా నేతలు గురువారం ఫిర్యాదు చేశారు.ఈ నియోజకవర్గాల్లో తెదేపా కార్యకర్తలు రిగ్గింగు, బూత్ క్యాప్చరింగులకు పాల్పడ్డారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము ఆరోపిస్తున్న బూత్‌లకు సంబంధించిన వీడియోలనూ బయట పెట్టాలంటూ పిన్నెల్లి వ్యవహారాన్ని పక్కదారిపట్టించే ప్రయత్నం చేసారు. అయితే ఇదంతా ఎన్నికల కౌంటింగ్ వరకు జరగవచ్చు. ఫలితాల్లో అనుకూలంగా ఉంటే ఫర్వాలేదు. లేకుంటే మరెంత హింసకు పాల్పడుతారన్నది గుర్తించి మసలుకోవాలి.

# పిన్నెల్లిని అరెస్ట్ చేయకుండా ఆర్డర్

## - ఇలాంటి పరిస్థితి గతంలో చూడలేదు - మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేందప్రసాద్



**తిరుమల,మే24:** ఈవీఎం ధ్వంసంలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జూన్ 6వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆశ్చర్యానికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలకు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇలాంటి తీర్పు వచ్చి ఉండదని.. ఉన్నత న్యాయస్థానాలు ఈ తీర్పుపై పునరాలోచించాలని కోరారు. పిన్నెల్లిని వెంటనే అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని అప్పుడే ప్రజాస్వామ్యం ఉందనే నమ్మకం ఏర్పడుతుందని, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని వ్యాఖ్యానించారు. పోలీసుల సహకారంతోనే పిన్నెల్లి తప్పించుకున్నారని, పిన్నెల్లిని అరెస్ట్ చెయ్యకుండా 3 రోజుల పాటు పోలీసులు కాలక్షేపం చెయ్యడంతో న్యాయస్థానంలో పిన్నెల్లికీ ఊరట లభించిందని బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎంను ధ్వంసం చేసిన వ్యవహారంలో మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఊరట లభించింది. ఆయనకు షరతులతో కూడిన మధ్యంతర ముందస్తు బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. జూన్ 6 వరకు ఆయన్ను అరెస్టు చేయవద్దని, తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఆయన కదలికలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు నిఘా ఉంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)ని ఆదేశించింది. ఆయన వెంట నలుగురు వ్యక్తులకు మించి ఉండకూడదని తేల్చిచెప్పింది. ఆయన దర్యాప్తునకు ఆటంకం కలిగించడం గానీ, సాక్షులను బెదిరించడం గానీ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. మధ్యంతర ముందస్తు బెయిల్ సమయంలో ఎలాంటి నేర ఘటనలకు పాల్పడడానికి వీల్లేదని ఆదేశించింది. విచారణ ను జూన్ 6కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం రాత్రి ఆదేశాలిచ్చారు. నెల 13న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం పాల్వాయ్ గేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎం, వీవీప్యాట్‌ను ధ్వంసం చేసిన వ్యవహారంలో పల్నాడు జిల్లా రెంటచింతల పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం హైకోర్టును ఆశ్రయించారు. వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని అభ్యర్థించారు. కోర్టు విచారణ చేపట్టగా..ఆయన తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్న కేసులేనని.. అర్నే?షకుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పోలీసులు సీఆర్పీసీ 41(ఏ) నిబంధనలు పాటించాలని తెలిపారు. ఘటన ఈ నెల 13న జరుగగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈవీఎం ధ్వంసం చేశారని వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈనెల 15న పోలీసులు కేసు నమోదు చేశారని.. టీడీపీ నేత లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియో ఆధారంగా పిటిషనర్‌ను అరెస్టు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించడం సరికాదన్నారు. ప్రతిపక్షానికి చెందిన వ్యక్తి వీడియోను మార్ఫింగ్ చేసి ఉండవచ్చని తెలిపారు. పిన్నెల్లిని అరెస్టు చేయాలని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయని.. ఆ ఆదేశాలతో పోలీసు యంత్రాంగం మొత్తం ఆయన్ను వెంబడిస్తోందని వివరించారు. ఆయన్ను ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే ప్రమాదం ఉందన్నారు. కనీసం వారం పాటు పిటిషనర్‌ను అరెస్టు చేయకుండా మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. పోలీసుల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌పై అదనంగా ఏమైనా సెక్షన్లు నమోదు చేశారా లేదా అనే వివరాలు తెలుసుకోవలసి ఉందని.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని.. అందుకు సమయం ఇవ్వాలని కోరారు. మరోవైపు టీడీపీ ఏజెంట్ శేషగిరిరావు తరఫు న్యాయవాది లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ.. పిన్నెల్లి పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఈవీఎంను పగులగొట్టారన్నారు. అడ్డువచ్చిన శేషగిరిరావుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని.. బాధితుడి వాదన వినకుండా పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని అభ్యర్థించారు. ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని కోరారు.

# బంగ్లా దిశగా బంగాళాఖాతంలో తుఫాన్

## - తుఫానుకు 'రేమాల్' గా నామకరణం - ఎపిలో అక్కడక్కడా వర్షాలకు ఛాన్స్



**అమరావతి,మే24** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద్ వెల్లడించారు. రాగల 24 గంటల్లో తుఫానుగా అనంతరం తీవ్ర తుఫానుగా మారే అవకాశముందని హెచ్చరించారు. తుఫానుకు 'రేమాల్' గా నామకరణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తుఫాను ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ తీరంలో 27 అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఒడిస్సా, బంగాల్, బంగ్లాదేశ్‌పై తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు. మత్స్యకారులు ఎవరూ కూడా మధ్య బంగాళాఖాతంలోకి చేపల వేటకు వెళ్లరాదని సూచించారు.తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉండదని వివరించారు. అయితే అత్యధిక ఉష్ణోగ్రతలు యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎపిలో రెండు రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులు పడే ఛాన్స్ ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. పార్వతీపురం మన్యంతో పాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అంతేగాక, అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. నేడు వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ నెల 25వ తేదీ వరకు తుఫాన్ గా మారితే ఆ తుఫానుకు రెమల్‌గా నామకరణం చేయనున్నారు. ఈశాన్య దిశగా కదులుతూ తూర్పు మధ్య ఖాతంలో తుఫాన్ గా వాయుగుండం మారనుంది. ఎపి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఈ నెల 25 నాటికి తీవ్ర తుఫాన్ గా మారే అవకాశం ఉంది. ఎపి, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను ఐఎండి అప్రమత్తం చేసింది. మే 26వ తేదీ సాయంత్రానికి బంగ్లాదేశ్- బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం కనిపిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. వాయుగుండంతో సముద్రం అలజడిగా మారింది. బలంగా ఈదురుగాలులు వీస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడుతుండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లద్దని అధికారులు సూచించారు. మత్స్యకారులు, రవాణా నౌకలకు వాతావరణ శాఖ హై అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది.

# పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసిపి

### తిరుపతి స్ట్రాంగ్ రూమ్ వద్ద దాడి హేయమైన చర్య

### మండిపడ్డ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**తిరుపతి,మే24:** వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రశాంతమైన ఉమ్మడి చిత్తూరు జిల్లా లో స్ట్రాంగ్ రూమ్ వద్ద కాండిడేట్‌పై హత్యయత్నం జరగడంపై పోలీసులు సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటన అని సీపీఐ నేత రామకృష్ణ అన్నారు. శుక్రవారం తిరుపతిలోఆయన మీడియాతో మాట్లాడుతూ సిగ్గులేకుండా ఖాకీ డ్రెస్ వేసుకుని అమ్ముడు పోయారని దుయ్యబట్టారు. సకల పాపాల భైరవుడు డీజీపీ ,పోలీసులు ఒకవైపు పూర్తిగా మోకరిల్లటం వల్ల ఈ పరిస్థితి నెలకొందన్నారు. హోమ్ మినిస్టర్ ఎవరో కూడా కనీసం తెలియదని, కానిస్టేబుల్ కూడా లెక్క చేయని పరిస్థితి అని, ఈ ఖ్యాతి మొత్తం సీఎం జగన్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. రాబోయే ప్రభుత్వం కూడా పోలీసుల్ని అనవసరంగా వినియోగించవద్దని కోరుతున్నామని, వారి డ్యూటీని వారు చేయనియ్యాలని రామకృష్ణ సూచించారు. 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని, ప్రతి నియోజకవర్గంలో ఓటుకి రూ. 3వేలు, పోస్టల్ బ్యాలెట్‌కు రూ. 5వేల చొప్పున ఇచ్చారని ఆరోపించారు. ఈసీ ఏం చేస్తోంది? వారు కూడా అమ్ముడు పోయారా? అని ప్రశ్నించారు. ఈసీ కూడా డబ్బులు తీసుకుంది కాబట్టి ఎక్కడ డబ్బుల పంపిణీని నిరోధించలేదని విమర్శించారు.

# మల్లారెడ్డి చెరలో చెరువు శిఖం భూములు

### అక్రమంగా కట్టిన గోడలు కూల్చివేత

### ఆరోపణలు రావడంతో అధికారుల చర్య

**మేడ్చల్,మే24:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కి మరో షాక్తగిలింది. షామీర్ పేట్ మండలంలోని బొమ్రాసిపేట్ పెద్ద చెరువు శిఖం భూముల్లో నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. చెరువు ఎఫ్టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేశారంటూ మల్లారెడ్డిపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో జేసీబీల సాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అలాగే పెద్ద చెరువును ఆక్రమించి నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను కూల్చివేశారు.కాగా నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలో సర్వేనంబరు 82, 83లలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య నెలకొన్న భూ వివాదం తెలిసిందే. అయితే రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతున్నారు. కాగా నాలుగు రోజుల క్రితం సర్వే నెం.82లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడుకు.. మరో 15మంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమిని కొనుగోలు చేశామని, కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15మంది పేర్కొంటున్నారు. అయితే ఆ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయితే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని పోలీసులకు 15మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ భూముల వివాదం ఇంకా కొనసాగుతోంది. ఈ విషయంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మల్లారెడ్డి బాధితులు సమావేశం నిర్వహించారు. మరోసారి మల్లారెడ్డిపై బాధితులు సంచలన ఆరోపణలు చేశారు. పూలు, పాలు అమ్ముడే కాదు... మల్లారెడ్డి భూ కబ్జాలు కూడా చేస్తున్నాడు. పేట్ బషీరాబాద్‌లోని 82 సర్వే నంబర్‌లో ఎకరం 29 గుంటల కన్నా.. ఎక్కువ ఉంటే మీకు సారీ చెప్పి రాజకీయాల నుంచి వెళ్లిపోతానని మల్లారెడ్డి చెప్పాడని... కానీ మమ్ముల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. రెవెన్యూశాఖ అధికారులు ఆదివారం చేసిన సర్వేలో 82 సర్వే నంబర్‌లో మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలతో పాటు.. మాకు చెందిన 33 గుంటలు అందులో కలిసిపోయింది. మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలు వదిలేసి.. మా 33 గుంటలను మాకు పొజిషన్ ఇప్పించాలి. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ముందే ఈ సర్వే జరిగింది. మల్లారెడ్డి మాట మీద నిలబడాలి‘ అని బాధితులు పేర్కొన్నారు.

# టిడిపి రాష్ట్ర బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించాలి

### అచ్చన్నాయుడు మంత్రి అయితే పార్టీకి లోకేశే బెటర్

### టిడిపి నేత బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,మే24:** ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమైందని, చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తే టిడిపి పార్టీ బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించాలని టీడీపీ ముఖ్య నేత బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను లోకేష్‌కు అప్పగించాలన్నారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా అచ్చన్నాయుడు ఉన్నారు.ఇదే సమయంలో అచ్చెన్నాయుడిపై బుద్దా వెంకన్న కీలక వ్యాఖ్యలు చేశారు. అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాగా పని చేశారని కొనియాడారు. ఇప్పుడు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది.. మంత్రి వర్గంలోకి వెళ్లనున్నారని తెలిపారు. చంద్రబాబు అమరావతిలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. నారా లోకేష్‌ను టీడీపీ అధ్యక్షుడిగా ప్రకటించాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. తాను తన కోసం అడగడం లేదని.. పార్టీ కోసమే లోకేష్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. నారా లోకేష్‌కు రాష్ట్ర పార్టీ సారధ్య బాధ్యతలు అప్పగిస్తే మరో 30 యేళ్లు టీడీపీకి తిరుగు ఉండదన్నారు. ఇటీవల జరిగిన పోలింగ్‌లో కూటమికే ప్రజలు పట్టం కట్టారని.. 130 స్థానాల్లో విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన బుద్దా వెంకన్న.. కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుతో పాటు.. లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి.. నలుగురు నాలుగు దిక్కులుగా పార్టీ కోసం పని చేశారని అన్నారు. గత ఎన్నికల్లో 23 సీట్లు టీడీపీకి వస్తే.. పార్టీ పని అయిపోయిందని, పదవులు అనుభవించిన వారే వెటకారం చేశారని బుద్దా గుర్తు చేశారు. ఈ ఐదేళ్లు టీడీపీ కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం నిలబడిందన్నారు. వారికి అండగా లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే ముహూర్తం కూడా ఖరారు అవుతుందని బుద్దా వెంకన్న అన్నారు. చంద్రబాబు తన ఆత్మకథను తప్పకుండా రాస్తారని చెప్పారు. అందులో బుద్దా వెంకన్న అనే వ్యక్తి కోసం తప్పకుండా ఒక పేజీ ఉంటుందన్నారు. చంద్రబాబు రాముడు అయితే.. ఆంజనేయుడిగా తాను విధేయుడిగా ఉన్నానని చెప్పుకొచ్చారు. నా దేవుడి కోసం నా రక్తంతో కాళ్లు కడిగానని.. ప్రపంచంలోనే ఇలా ఎవరూ చేసి ఉండరంటూ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా లక్షలాది మంది అభిమానం సంపాదించారని అన్నారు.సుపు జెండా రెపరెపలాడాలంటే.. లోకేష్ కు బాధ్యతలు అప్పగించాలని చంద్రబాబును బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం, నారా లోకేష్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఒకేరోజు జరగాలని ఆకాంక్షించారు. బీసీ నేతగా అచ్చెన్నాయుడికి ప్రమోషన్ ఇచ్చి, కీలకమైన మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి: జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,మే24:** ఎమ్మెల్సీ ఎన్నికల్లోపట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టుల ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి గత ప్రభుత్వ పథకాలను కూడా కొనసాగించడం లేదని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో ఐదు నెలలు అధికారంలో ఉండి విద్యుత్ నిర్వహణను ఆగం చేశారని విమర్శించారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని దాటవేస్తున్నారు. రైతు పండించిన పంటకు బోనస్ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఓటు వేస్తున్నామంటే మన గొంతును అభ్యర్థికి ఇస్తున్నట్లేనని స్పష్టం చేశారు. ప్రశ్నించే గొంతు ప్రశంసించే గొంతుగా మారిందని, అందుకే ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# నిజాలు బయటపెడితే కేసులా

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

### ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం



**హైదరాబాద్,మే24:** నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు.

# బిఆర్‌ఎస్ నేతల పెడబొబ్బలు !

దొంగే దొంగాదొంగా అని అరవాలి. ..అల్లరి చేయాలి. గాయ్ చేయాలి. గత్తర లేపాలి. ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్‌ఎస్ అదే చేస్తోంది. అప్పులు చేశారంటే సమాధానం లేదు. కాళేశ్వరం కుప్ప చేశారంటే మాటల్లేవు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటే ..అది పోలీసులు చేసే పనులంటూ..దాటవేత... ఒక్కటేంటి.. పదేళ్లలో తెలంగాణను చిక్కుముడులు వేసి కోలుకోకుండా దెబ్బవేసిన ఘనత కల్వకుంట వారిది. అయినా ఇంకా పెడబోబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని అంటున్నారు. ఆరు నెలల్లోనే అస్తవ్యస్తం అయ్యిందని గావు కేకలు పెడుతున్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు ఎక్కడికి వెళ్లినా అంగట్లో పెద్దమ్మలోళ్లు అరిచినట్లుగా చేస్తున్నారు. పాలేందో నీళ్లేందో తేలిపోయిందట... వద్దురా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారట..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందట.. వడ్లకు బోనస్ కాదు కదా అసలు వడ్లే కొనడం లేదట.. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారట.. రేవంత్ ప్రభుత్వం రివర్స్ గేర్‌లో వెళ్తోందట...మంచి నీళ్లు రావడం లేదు.. కరెంటు లేదు.. పథకాలు బంద్ అయ్యాయట.. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటుకు ఇబ్బంది లేనేలేదట. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయట. వడ్లకు బోనస్ బోగస్.. రైతుభరోసా రాలేదు. మహిళలకు 2500 రాలేదు.. అవ్వాతాతల కు 4 వేల పింఛన్ రాలేదు. రైతులకు 2 లక్షల రుణమాఫీ కాలేదు.. ఒక్క ఉచిత బస్సు తప్ప అన్నీ తుస్ అని అట. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని ఇవ్వడం లేదట.. ఇలా ఎందుకు జరిగిందన్న ఇంగితం లేకుండా మాట్లాతున్నారు. అడిగేవారు లేరనుకుంటున్నారు. తెలంగాణను అధోగతి పాలు చేసిన బిఆర్‌ఎస్ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. నిజంగా ఇవన్నీ ఇవ్వాలంటే రాష్ట్రం గాడిలో ఉందా లేదా చెక్ చేయాలి. కానీ కారులో వచ్చిన కల్వకుంట్ల వారు బంగారు తెలంగాణ... ధనిక తెలంగాణ అంటూ ఊదరగొట్టి కరిమింగిన వెలగపండును చేసి వెళ్లారు. వారి నిర్వాకంపై ప్రపంచ మంతా కోడై కూస్తుంటే ప్రజలకు తెలియకుండా..వారి మదిలో చేరుకుండా గత్తర లేపుతున్నారు. నిజానికి గత ప్రభుత్వాలు చేసిన పాపాలపై ఆనాటి పాలకలును నిలదీసి కక్కించేలా చట్టాలు రావాలి. ఉత్త పుణ్యానికి తెలంగాణను పూర్తిగా డొల్లగా మార్చారు. చెప్పుకుంటూ పోతే అనేక విషయాలు చర్చించవచ్చు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు అందడంలేదంటే కారణం..గత ప్రభుత్వం. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడం లేదంటే గత పాలకులే కారణం. ఇలా చెప్పుఉంటూ పోతే అనేక విధాలుగా అప్పులకుప్ప చేసి అందమైన బొమ్మను చూపారు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పేరుకు పోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడానికి గతంలో కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం తప్ప మరోటి కాదు. వారు చేసిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు అయ్యాయి. నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. జీతాలు చెల్లించడం గగనంగా మార్చారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయంటే ఎంత దారుణంగా గత ప్రభుత్వం వ్యవహరించిం దో చర్చించాలి. 2019-20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించక పోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు ఇంటర్, డిగ్రీ పూర్తియిన విద్యార్థులు రెండు మూడేళ్ల క్రితమే కోర్సును పూర్తి చేసినా.. ఫీజు రీయింబర్స్ కాలేదు. ప్రధానంగా అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాలంటేనే ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. నెలవారీగా సమకూరుతున్న రాబడులు... నెలవారీ వ్యయాలకే సరిపోతున్నాయి. ఇందులో ప్రతి నెలా అన్ని రకాల రాబడుల ద్వారా రూ.12-14 వేల కోట్ల వరకు నిధులు సమకూరుతున్నాయి. నెలకు మరో రూ.4-5 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంటోంది. ఇలా వచ్చే రూ.18-19 వేల కోట్లను ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, అప్పుల కిస్తులు, వడ్డీ చెల్లింపులకు సర్దుతోంది. పర్యవసానంగా సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్‌కు ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. అప్పుల అసలు, వడ్డీల కింద 2023-24లో ప్రభుత్వం రూ.53,978 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. అంటే... నెలకు సగటున రూ.5 వేల కోట్లు అసలు, వడ్డీలకే సరిపోయాయి.ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద రూ.4,500 కోట్లకు పైగా చెల్లించాలి. ఈ వడ్డీలు, వేతనాలే సింహభాగం నిధులను హరిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని శాఖలను ఊడ్చేశారు. అందినకాడికి కల్వకుంట్ల వారు అప్పులు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ మీద పడి కుటుంబమంతా ఏడ్చేస్తోంది. వీరికి తోడు బిజెపి వారు కూడా శాపనార్థాలు లంఘించుకున్నారు. ప్రభుత్వం రాగానే సర్దుకునే లోపే చేస్తున్న విమర్శలు..కేవలం చేసిన తప్పులను,అప్పులను కప్పి పుచ్చుకునేందుకే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు.

# నిరుద్యోగ భారతంలో మరో అంకం

### - ఐఐటిల్లో చదివిన వారికే ఉద్యోగాలు నిల్ - కేంద్రం తీరుతో కానరాని ఉద్యోగాలు

**న్యూఢిల్లీ,మే24:** దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవుతుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుం డా పోయింది. ఇక మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది.

ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసిం చిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నా యి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామ కాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్పహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది.

గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అద్యయనం చేయాలి. అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి.

# పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు

### - మంచుకొండల్లో గుట్టల్లా పేరుకుంటున్న చెత్త
### - పర్వతారోహకులు, పర్యాటకుల తాకిడితో పెరుగుతన్న కాలుష్యం



**న్యూఢిల్లీ,మే24:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్ చెత్తకుప్పగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకులకు తోడు, పర్వతారోహకులు వదిలేస్తున్న చెత్త కారణంగా పర్వత శ్రేణులు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇది మనకు తీరని నష్టం చేస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి గుణపాటం నేర్చుకోవాల న్నారు. ప్లాస్టిక్ సహా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు. మరో ముఖ్యంగా 8,848 మీటర్ల ఎత్తు ఉండే ఎవరెస్ట్ శిఖరంపై టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నది. ఎవరెస్ట్ అధిరోహణకు ఏటా వేలా మంది పర్వతారోహకులు వెళ్తుంటారు. వీరంతా వాడి పడేసే వస్తువులు, ఇతరత్రా వాటి వల్ల ఎవరెస్టు పర్వతం ప్రపంచంలోనే ఎత్తయిన వ్యర్థ పదార్థాల డంపింగ్‌గా మారుతున్నది. గత కొన్నేండ్ల కార్యకలాపాల వల్ల పర్వతంపై 50 టన్నుల మేర చెత్త మిగిలి ఉండే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద ప్రతి సీజన్‌లో 75 టన్నుల వ్యర్థాలను తొలగిస్తుంటారు. ఇంకా పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, దాన్ని తొలగించడం ప్రతి ఏడాది ఒక నిరంతర పక్రియగా మారింది. ఇది అత్యంత దారుణమైన నిజమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఇలాంటి వాటిని ఎలా నిర్మూలించుకోగలమో ఆలోచన చేయాలన్నారు. ఎవరెస్టు పర్వతం, దాని సమీపంలోని సాగరమాత నేషనల్ పార్క్‌కు ఏటా వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. 2014, 2017 మధ్య ఈ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం ప్రతి ఏడాది 60 వేల మంది వరకు విదేశీ పర్యాటకులు పార్కుకు వస్తున్నారు. వీరికి అదనంగా వేలాది నేపాలీ గైడ్స్ ఉంటుంటారు. వీరు ప్రతి ఏడాది 1,000 టన్నుల వ్యర్థాలను వదిలి వెళ్తారని ఒక అంచనా. అయితే ఇందులో చాలా వరకు పార్కులోనే ఉండిపోతున్నది. ప్రధానంగా పర్వతారోహణను ప్రారంభించే ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద అధికంగా వ్యర్థాలు పడి ఉంటున్నాయి. క్యాంపుల వద్ద ఉండే చెత్తను చాలా వరకు శుభ్రం చేస్తున్నప్పటికీ, పర్వతంపై ఉండే వ్యర్థాల మొత్తాన్ని క్లీన్ చేయడం సాధ్యపడటం లేదు. ఎందుకంటే అంత ఎత్తుకు వెళ్లి వాటిని సేకరించి మళ్లీ కిందకు తీసుకుని రావడం సాధ్యమయ్యే పనిగా లేదు. ఎవరెస్టుపై అత్యంత కాలుష్య ప్రాంతంగా నాల్గవ క్యాంపు ఉన్నది. ఇది పర్వతారోహకులు చివరగా ఆగే స్థలం. సముద్ర మట్టానికి 7,900 మీటర్ల ఎత్తులో ఉండే, డెత్ జోన్‌గా పిలిచే ఈ ప్రాంతం నుంచి వ్యర్థాలను తీసుకురావడం అంత సులభం కాదని ది ఎవరెస్టు ప్రాజెక్టు సీఈవో కౌఫ్‌మాన్ పేర్కొన్నారు. ఈ సైట్ వద్ద పర్వతారోహకులు కొంత సేపు మాత్రమే ఆగుతారు. తమ ప్రాణాలకు ముప్పు పొంచి ఉండే నేపథ్యంలో కిందకు దిగి వచ్చే సమయంలో చాలా త్వరగా వచ్చేస్తారు. ఈ క్రమంలో తమకు సంబంధించిన టెంట్లు, ఆక్సిజన బాటిళ్లు, స్టీల్ గిన్నెలు, స్వూన్లు వంటివి అక్కడే వదిలేస్తారు.వ్యర్థాల నిర్వహణను సాగరమాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(ఎస్‌పీసీసీ) చేపడుతున్నది. 2014 నుంచి ఎవరెస్టు బేస్ క్యాంపును దాటి వెళ్లిన వారు తిరిగి 8 కేజీల వ్యర్థాలను తమ వెంట కిందకు తీసుకురావాలనే నిబంధన పెట్టారు. లేకుంటే 4 వేల డాలర్ల(రూ.3.3 లక్షలు) డిపాజిట్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. వ్యర్థాల నిర్వహణకు ఎస్‌పీసీసీ ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం అవుతున్నట్టు కనిపించడం లేదు. మరోవైపు ఎవరెస్టుపై చెత్తను తొలగించడంలో నేపాల్ సైన్యం కూడా సహకారం అందిస్తున్నది. 2022లో ఎవరెస్టు, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 34 టన్నుల వ్యర్థాలను తొలగించామని ఆర్మీ పేర్కొన్నది. ఈ క్రమంలో నిబంధనలు కఠినతరం చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు.

# ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

### తిరుమల తరహాలో అందుబాటులోకి



**యాదాద్రి,మే24:** తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లు తున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుంఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రి లో ఆలయనిర్మాణం, మాఢవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది.తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శుభవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రీశుడి దర్శనం కోరి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి తిరుమల దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లును ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది ఈ పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

# పాలుతాగుతున్న పోచ్చమ్మ తల్లి

### ప్రచారంతో మదీనాగూడకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్,మే24:** నగర శివారులోని శేరిలింగంపల్లిలో అద్భుతం చోటు చేసుకుంది. భక్తులు ప్రసాదంగా సమర్పించిన పాలను అమ్మవారు తాగుతున్నారన్న ప్రచారంతో భక్తులు పోటెత్తారు. అదరుద్దైన, అద్భుతమైన ఘట్టాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మావారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మతల్లి దేవత భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నదని జరుగుతన్న ప్రచారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడాలో చోటుచేసుకుంది. మదీనాగూడా గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మవారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు స్వయంగా అమ్మవారికి చెంచాతో పాలు పట్టించారు. అమ్మవారు పాలను స్వీకరించినట్లు గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి బారులు తీరారు. ఉదయం నుండి అమ్మవారికి భక్తులు పాలు సమర్పిస్తూనే ఉన్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తూ పూజలు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్

### - కేరళ యువకుడి మృతితో రట్టు
### - సూత్రధాని ప్రైవేట్ టాక్టర్‌గా గుర్తింపు

**హైదరాబాద్,మే24:** నగరంలో మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది. కేరళకు చెందిన యువకుడి మృతితో ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కీలక సూత్రధారి హైదరాబాద్‌కుచెందిన వైద్యుడిగా గుర్తించారు. కొంతకాలంగా పేదలకు డబ్బు ఆశ చూపి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేస్తూ దందా సాగిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకుడు మృతిచెం దడంతో ఈ వ్యవహారం బయటకొచ్చింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. కేరళలో ఓ యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి ఈ మధ్యనే కిడ్నీ మార్పిడి చేయించుకున్నాడని, అందుకు దళారులు రూ.20లక్షలు ఆశ చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సబిన్ అనే దళారిని కోచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకుని విచారించారు. కీలక సూత్రధారులు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్, మరో ముగ్గురు కలిసి దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. యువకుడిని ఇరాన్ తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేశారని, రూ.20లక్షలు ఇస్తామని చెప్పి రూ.6లక్షలే ఇచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా కేరళ పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40మంది యువకులను ఇరాన్ దేశం తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువమంది పేదలే ఉన్నట్లు వారు తెలిపారు. నగరానికి చెందిన ఒక వైద్యుడితోపాటు మరో ఇద్దరు దళారుల కోసం కేరళ పోలీసులు వెతుకుతున్నారు. కేరళలోని ఎర్నాకులం కేంద్రంగా వ్యవహారం నడుపుతున్నారని, పేదలను టా÷-గ్గ్ం÷ట్ చేసుకుని నగదు ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని కేరళ పోలీసులు పేర్కొన్నారు

# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

### భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన

**భద్రాచలం,మే24:** నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతికి నిరసనగా భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద విద్యార్థులు, బంధువులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య గురువారం ఉదయం అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కళాశాల ప్రాంగణంలో గాయాలతో పడి ఉన్న ఆమెను.. యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. విద్యార్థిని మృతితో పారా మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం బంధువులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి నుంచి ర్యాలీగా కళాశాల వద్దకు వచ్చారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు వచ్చిన ఛైర్మన్‌పై దాడికి విద్యార్థులు, బంధువులు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక నర్సింగ్ కళాశాల విద్యార్థిని కారుణ్య (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ నేపథ్యంలో ఆమె బంధువులు.. కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని.. అలాగే నర్సింగ్ కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గురువారం ఉదయం కళాశాలలో కారుణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన కాలేజీ యాజమాన్యం.. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించింది. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ.. సాయంత్రం మరణించింది. దీంతో ప్రభుత్వాసుపత్రి నుంచి కళాశాల వరకు కారుణ్య మృతదేహంతో ఆమె బంధువులు, కళాశాల విద్యార్థులు ర్యాలీగా చేరుకుని.. ఆందోళన చేపట్టారు. ఆ క్రమంలో కళాశాల వద్దకు చేరుకున్న ఛైర్మన్‌పై కారుణ్య బంధువులు దాడికి యత్నించగా.. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

# సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

### - కాంగ్రెస్ మయాంలో పరాయి పాలన
### - ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే - మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు


**సూర్యాపేట,మే24:** జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్టాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా..

### 14 అంతస్థులు కడితే తప్పేంటి
### కాంగ్రెస్ రావడంతో నిలిచిపోయిన నిర్మాణాలు
### కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీష్ రావు ఆగ్రహం


**హైదరాబాద్,మే24:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు.

## ఇలా చేస్తే ఏ జుట్టు సమస్య ఉండదు?



నేటి జీవనశైలి వల్ల జుట్టుకి సంబందించిన ఎన్నో రకాల సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలను ఇంటి చిట్కాలతో చాలా తక్కువ ఖర్చుతో చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.ఈ మధ్య కాలంలో జుట్టు రాలే సమస్య, తెల్లజుట్టు సమస్య అనేవి చాలా మందిని ఎంతో వేదనకు గురి చేస్తున్నాయి.చాలా చిన్న వయస్సులోనే ఈ సమస్యలు రావటంతో చాలా కంగారు పడి మార్కెట్ లో రకరాల ప్రొడక్ట్స్ వాడేస్తూ ఉన్నారు.అయితే అలా కాకుండా మన ఇంటిలో సహజసిద్దమైన పదార్ధాలతో చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. కాస్త ఓపికగా ఈ టిప్స్ పాటిస్తే చాలా మంచి పలితాన్ని పొందవచ్చు.ఈ టిప్స్ కోసం రెండు ఇంగ్రిడియన్స్ ఉపయోగిస్తున్నాం. గుప్పెడు కరివేపాకు ఆకులను తీసుకొని శుభ్రంగా కడిగి మెత్తని పేస్ట్ గా చేయాలి.అలాగే ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి రసం తీసుకోవాలి. కరివేపాకు పేస్ట్ లో ఉల్లిపాయ రసం వేసి బాగా కలిపి పావుగంట పాటు అలా వదిలేయలి. ఇక ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని తలకు బాగా పట్టించాలి.ఒక అరగంట అయ్యాక రెగ్యులర్ గా వాడే షాంపూతో తలస్నానం చేయాలి. ఈ విధంగా వారంలో రెండు సార్లు చేస్తూ ఉంటే తెల్ల జుట్టు ఈజీగా నల్లగా మారటమే కాకుండా జుట్టు రాలే సమస్య,చుండ్రు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. ఇక కరివేపాకు సహజసిద్ధంగా మెలనిన్ వర్ణద్రవ్యాన్ని మెరుగు పరచటంలో సహాయపడి జుట్టు ముదురు రంగులోకి మార్చి నల్లగా మారేలా చేస్తుంది.ఉల్లిపాయలో సల్ఫర్ అనేది ఉంటుంది. ఈ సల్ఫర్ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. జుట్టు రాలకుండా జుట్టు చాలా ఒత్తుగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది.ఇంకా అలాగే తెల్లజుట్టు సమస్యలను పరిష్కరిస్తుంది. తెల్ల జుట్టు నల్లగా మారటానికి ఎంతో సహాయపడుతుంది. అలాగే జుట్టుకు మంచి టోనర్ గా పనిచేస్తుంది.కాబట్టి ఖచ్చితంగా ఈ టిప్స్ పాటించండి. జుట్టుకు సంబంధించిన అన్ని రకాల సమస్యలని ఈజీగా తగ్గించుకోండి.


## ఆ గ్రహంలో ఇసుక వర్షం కురుస్తుందట..?



సాధారణంగా వర్షం అనేది ఎలా కురుస్తుందో అందరికీ తెలిసే ఉంటుంది.. వర్షం కురవడం గురించి తెలవకపోవడం ఏంటి బాసు.. పుట్టినప్పటినుంచి చూస్తూనే ఉన్నాం కదా..సముద్రంలో ఉన్న నీరు ఆవిరై ఇక మేఘాలుగా ఏర్పడతాయి. ఇక ఆ మేఘాల నుంచి వర్షం కురుస్తూ ఉంటుంది అన్న విషయం అందరికీ తెలుసు.. ఇక దీని గురించి కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది అని అంటారా.. అయితే ఇప్పటివరకు కేవలం నీళ్లు మాత్రమే వర్షం రూపంలో కురుస్తుంది అనే విషయం అందరికీ తెలుసు. అవును అది కూడా నిజమే కదా. నీళ్లు కాకపోతే వర్షం రూపంలో రాళ్లు పడతాయా అంటారు ఎవరైనా.. కానీ ఇక్కడ మాత్రం నీటి వర్షం కురవదు. ఏకంగా ఇసుక వర్షం కురుస్తుంది. ఈ విషయం గురించి తెలిసి ప్రతి ఒక్కరు కూడా షాక్ అవుతున్నారు. అదేంటి ఇసుక వర్షం కురవడమా.. జీవితంలో ఇలాంటి మాట ఇప్పటివరకు వినలేదు. ఇలా ఇసుక వర్షం కురిసే ప్రాంతం ఎక్కడుంది అంటారా.. అయితే ఇలా ఇసుక వర్షం కురిసేది మన గ్రహంలో కాదు మరో గ్రహంలో. వినడానికి కాస్త ఆసక్తికరంగా మరింత విచిత్రంగా అనిపిస్తుంది కదా. భూమికి 200 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఓ గ్రహంలో ఇలా ఇసుక వర్షం కురుస్తుందట. వౌూజా-107ఎ అనే గ్రహం లో మాత్రం నీటికి బదులు ఏకంగా మేఘాలు ఇసుకతో ఏర్పడతాయట. ఈ విషయాన్ని జేమ్స్ వెబ్ టెలిస్కోప్ ద్వారా పరిశోధకులు కనుగొన్నారు. ఇది కాస్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోయింది. అయితే ఈ గ్రహ పరిణామం జుపిటర్ స్థాయిలో ఉంటే.. ద్రవ్యరాశి నెప్ట్యూన్ మాదిరి ఉంటుందట. దీంతో నీటి తరహాలోనే ఇక్కడ ఇసుక మేఘాలు ఏర్పడతాయట. ఇసుక మొత్తం మేఘాలలోకి చేరి మళ్ళీ వర్షం కురిసినట్లుగానే మేఘాలలో నుంచి ఇసుక ఉపరితలంపై పడుతుందట. ఏదేమైనా ఇసుక వర్షం కురిసే గ్రహం అంటే కాస్త విచిత్రంగానే ఉంది కదా.

## చలికాలంలో మైగ్రేన్ ఎఫెక్ట్..

**టెన్షన్ లేకుండా చెక్ పెట్టేయండిలా!**




వాతావరణ పరిస్థితులు.. ఆహారపు అలవాట్లు మారినప్పుడల్లా అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. అందులోనూ చలికాలంలో వచ్చే సమస్యల గురించి చెప్పాల్సిన పని లేదు.వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి.. జ్వరం, జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలతో పాటు చలికి మైగ్రేన్ కూడా వేధిస్తుంది. ఈ తల నొప్పి వస్తే.. అంత తొందరగా పోదు. ఈ తల నొప్పి కారణంగా ఏ పనిపై ఫోకస్ కూడా పెట్టలేం. దానికి తోడు ఇప్పుడున్న బిజీ లైఫ్ కి ఒత్తిడి కూడా పెరుగుతుంది. ఈ కారణం చేత కూడా మైగ్రేన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ మైగ్రైన్ నొప్పి అనేది తలకు ఒక వైపు మాత్రమే వస్తుంది. ఈ రకమైన తల నొప్పి వస్తే అస్సలు భరించలేరు. ఈ మైగ్రేన్ నొప్పి పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే ఎక్కువగా వస్తుంది. దీంతో మనిషి మనిషలో ఉండదు. దానికి ఇప్పుడున్న చలి కారణంగా ఇంకా ఎక్కువగా వస్తుంది. ఈ తల నొప్పి ఒక పూట వరకూ ఉంటుంది. ఈ మైగ్రేన్ ని తగ్గించాలంటే బెల్లం బాగా హెల్ప్ చేస్తుంది. ఈ మైగ్రైన్ తల నొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు గోరు వెచ్చటి ఆవు పాలల్లో కొద్దిగా బెల్లం కలుపుకుని తాగాలి. ఇది తాగిన కొద్ది సేపటికే ఉపశమనం కలుగుతుంది. అలాగే అల్లం కూడా చాలా ఎఫెక్టీవ్ గా పని చేస్తుంది. మైగ్రేన్ ఎక్కువగా ఉన్నప్పుడు అల్లం రసంలో కొద్దిగా నిమ్మ రసం కలిపి తీసుకుంటే మంచి రిలీఫ్ నెస్ దొరుకుతుంది. అంతే కాకుండా నిద్ర లేమి సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఇలా ఈ రెండు చిట్కాల్లో ఏది పాటించినా.. మైగ్రేన్ తల నొప్పి ఎగిరి పోతుంది.

# ఇదెక్కడి విడ్డూరం సామీ..

సగం బెడ్ అద్దె రూ.54 వేలు?

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వచ్చిన నేపథంలో ప్రపంచ నలుమూలలో ఎక్కడ ఏం జరిగినా కూడా ఇట్టే తెలుసుకోగలుగుతున్నారు సోషల్ మీడియా జనాలు.ఈ క్రమంలోనే అరచేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ లోనే అటు ప్రపంచాన్ని మొత్తం చుట్టేయగలుగుతున్నారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నో రకాల విషయాలు కూడా హాట్ టాపిక్ గా మారిపోతున్నాయ్.ఇక కొన్ని కొన్ని విషయాలు అయితే అందరిని ముక్కున వేలేసుకునేలా చేస్తూ ఉంటాయి అని చెప్పాలి. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన ఘటన కూడా ఇలాంటి కొవలోకి చెందినదే. ఇంతకీ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిపోయిన అంశం ఏంటో తెలుసా? ఇంటి అద్దె.. అదేంటి ఇంటి అద్దె గురించి చర్చించుకోవడానికి పెద్దగా ఏముంటుంది అంటారా? సాధారణంగా ఎవరైనా సరే తమకంటూ ఒక ప్రత్యేకమైన నచ్చిన గది దొరికితే బాగుండని కోరుకుంటారు. కానీ ఇతరులతో బెడ్ షేర్ చేసుకునేందుకు ఎవరైనా రెంట్ కు తీసుకుంటారా. ఊరుకోండి బాస్ బెడ్ షేర్ చేసుకోవడం అంటే వినడానికి కంపరంగా ఉంది అంటారు ఎవరైనా. కానీ ఇక్కడ మాత్రం ఏకంగా బెడ్ షేర్ చేసుకోవడానికి కూడా రెంట్ కట్టాలి. అదికూడా అక్షరాల 54000. మన దగ్గర నెలకు ఇంత చెల్లించాము అంటే దేశంలోనే టాప్ సిటీలో పెద్ద ఇంట్లో అద్దెకు ఉండేందుకు అవకాశం ఉంటుంది. కానీ కెనడాలో మాత్రం ఈ మొత్తం రూమ్ షేర్ చేసుకోవడానికి మాత్రమే ఈ డబ్బులు సరిపోతాయి అని చెప్పాలి. టొరెంట్ లోని ఒక మహిళ పెట్టిన పోస్ట్ చూసి ఏకంగా నైటిజన్స్ అందరూ కూడా నోరెళ్లపెడుతున్నారు. ఎందుకంటే ఏకంగా ఒక రూమ్ లో ఉన్న క్వీన్ సైజ్ బెడ్ షేర్ చేసుకోవడానికి నెలకు 900 కెనడియన్ డాలర్లు అంటే ఏకంగా భారత కరెన్సీలో 54 వేల రూపాయలు చెల్లించాలట. అయితే ఇక ఈ ఆఫర్ కి కొంత మంది ఓకే చెప్పడం కూడా గమనార్హం.



## డైనోసార్లు ఇంకా అంతరించిపోలేదా?

డైనోసార్.. ఈ పేరు చెప్తే చాలు ప్రతి ఒక్కరికి కూడా జురాసిక్ పార్క్ సినిమా గుర్తుకు వస్తూ ఉంటుంది. ఎందుకంటే డైనోసార్లు ఉన్నాయో లేవో అన్న విషయం ఎవరికీ తెలియదు.కానీ జురాసిక్ పార్క్ అనే సినిమా ద్వారా నిజంగానే డైనోసార్లు ఈ భూమి మీద బ్రతికాయని.. అవి ఎంతో భయంకరమైన జీవులు అన్న విషయం మాత్రం ప్రతి ఒక్కరికి అర్థమైంది. అంతేకాదు డైనోసార్ అంటే అందరిలో ఒక భయం కూడా మొదలైంది అని చెప్పాలి. ఇక అక్కడక్కడ జంతు ప్రదర్శనశాలలో కూడా డైనోసార్ బొమ్మలు కనిపిస్తూ ఉంటాయి. అయితే లక్షల సంవత్సరాల క్రితం డైనోసార్లు భూమిపైన ఉండేవని.. కానీ ఇప్పుడు ఆ జాతి మొత్తం అంతరించిపోయింది అంటూ చెబుతూ ఉంటారు. ఇందుకు సంబంధించి ఎన్నో ఆధారాలు కూడా ఉన్నాయి అంటూ శాస్త్రవేత్తలు చూపిస్తూ ఉంటారు అని చెప్పాలి. కానీ ఇప్పటికీ కూడా డైనోసార్లు బతికే ఉన్నాయి అంటే నమ్ముతారా.. ఊరుకోండి బాసు అటు శాస్త్రవేత్తలు లక్షల సంవత్సరాల క్రితమే డైనోసార్లు అంతమయ్యాయ్ అని చెబుతుంటే.. ఇప్పుడు ఉన్నాయ్ అంటారేంటి అంటారు ఎవరైనా. కానీ ఇప్పుడు కూడా డైనోసార్ల మనుగడకు సంబంధించిన విషయం ఒకటి హాట్ టాపిక్ గా మారిపోయింది. భూమి మీద అంతరించిపోయిన డైనోసార్లు మరో గ్రహంలో మాత్రం ఇంకా జీవించి ఉండే అవకాశం ఉంది అంటూ ఒక అధ్యయనంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. భూమికి దూరంగా ఉన్న ఇతర గ్రహాలపై డైనోసార్లు ఉండే ఛాన్స్ ఉందని ఇక భూమిపై ఉన్న పరిశోధకులు టెక్నాలజీతో వాటిని గుర్తించొచ్చు అంటూ ఈ అధ్యయనం పేర్కొంది. అయితే డైనోసార్లు జీవించినప్పుడు భూమిపై అత్యధికంగా 30% ఆక్సిజన్ ఉండేదని.. ప్రస్తుతం ఆక్సిజన్ శాతం 21 శాతంగా ఉంది చెబుతున్నారు శాస్త్రవేత్తలు. కాగా ఈ అధ్యయానంకు సంబంధించిన అన్ని విషయాలు కూడా రాయల్ ఆస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్ లో ప్రచురితమైంది.



## చెప్పులు లేకుండా నడిస్తే ప్రయోజనాలు..!

చెప్పులు లేకుండా నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. బయటనే కాదు ఇప్పుడు ఇంట్లో కూడా చెప్పులు వేసుకుని నడుస్తున్నారు. కాళ్లకు ఏమైనా గుచ్చుకుంటాయని భయంతో సాధారణంగా చెప్పులు వేసుకుంటారు. ఇప్పుడంటే రకరకాల చెప్పులు వచ్చాయి కానీ.. పూర్వం అయితే ఎక్కడికైనా.. ఎంత దూరం అయినా చెప్పులు లేకుండానే నడిచేవారు. నడక ఆరోగ్యానికి మంచిదే కానీ.. చెప్పులు లేకుండా నడిస్తే ఇంకా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాస్త జాగ్రత్తగా చూసుకుని చెప్పులు లేకుండా వాకింగ్ చేస్తే ఇంకా మంచిదని అంటున్నారు. ఇలా చెప్పులు లేకుండా నడిచే పద్ధతినే గ్రౌండింగ్ అని అంటారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం వల్ల భూమిలో ఉండే పాజిటివ్ శక్తి అనేది.. శరీరంతో కనెక్ట్ అవుతుంది. దీని వల్ల శరీరంలో ఉండే చక్రాలు అనేవి ఉత్తేజితం అవుతాయి. అంతే కాకుండా మనలో కొత్త శక్తి ప్రవహించిన భావన కలుగుతుంది. కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం వల్ల అరికాళ్లలో ఉండే నరాల మీద ఒత్తిడి పడినప్పుడు.. రక్త ప్రసరణ అనేది సాఫీగా జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు వెల్లడిస్తున్నారు.చెప్పులు లేకుండా నడవడం వల్ల ఒత్తిడి, మానసిక ఆందోళనతో పాటు నిద్ర లేమి సమస్యలు కూడా దూరం అవుతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. ఎక్కువగా ఒత్తిడి, డిప్రెషన్ కు గురయ్యే వాళ్లు చెప్పులు లేకుండా పచ్చని గడ్డిపై నడిస్తే మరింత మంచిదని చెబుతున్నారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల కాళ్లలో ఉండే నరాలు వేగంగా కదులుతాయి. దీని కారణంగా రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. శరీరంలో పాదాల కండరాలు సున్నితంగా ఉంటాయి. ఇలా చెప్పులు లేకుండా నడవడం వల్ల అవి బలంగా తయారవుతాయి. అంతే కాకుండా తరచుగా కాళ్ల నొప్పులు, తిమ్మిర్లు వంటి సమస్యలతో ఇబ్బంది పడేవారు చెప్పులు లేకుండా నడిస్తే ఉత్తమం.అయితే పాదాలకు చెప్పులు లేకుండా నడిచే క్రమంలో దెబ్బలు ఎక్కువగా తగిలే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా పరిసరాలు పరిశీలించుకుని నడవాలి. కస్త పరిసరాలు శుభ్రంగా ఉన్న ప్రదేశంలో నడిస్తే మంచిది. మొదట ఓ పది నిమిషాల పాటు చెప్పులు లేకుండా నడవడం ప్రాక్టీస్ చేస్తే ఆ తర్వాత అలవాటు అవుతుంది.



# న్యుమోనియా కేసులపై చైనా కీలక ప్రకటన..

కరోనా మహమ్మారి మిగిల్చిన విషాదం ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ మాయదారి రోగం సృష్టించిన భీకర పరిస్థితులు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ప్రపంచాన్ని వణికించిన కరోనా పుట్టిల్లు అయిన చైనాలో మరో ప్రమాదకర వ్యాధి కలవరపెడుతోంది. ప్రస్తుతం చైనాలో చిన్నారుల్లో అంతుచిక్కని న్యుమోనియా కలవరపెడుతోంది. చైనాలో ఆసుపత్రుల్లో చిన్నారులతో పేరెంట్స్ బారులు తీరుతున్నారు. ఈ దృశ్యాలు చూస్తుంటే మళ్లీ కరోనా రోజులు గుర్తొస్తున్నాయి. శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు, జ్వరం, ఉపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంతు చిక్కని వ్యాధి వ్యాప్తి చెందకుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి. ఇక ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ సమస్యపై దృష్టిసారించింది. ఉత్తర చైనాలో ఎక్కువగా ఈ కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అలర్ట్ అయ్యింది. అంతు చిక్కని ఈ వ్యాధికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని చైనాను కోరింది. జబ్బు లక్షణాలు, అనారోగ్యానికి గురవుతున్న చిన్నారులుండే ప్రాంతాల వివరాలు ఇవ్వాలని అధికారులను అడిగింది. అలాగే, ఈ జబ్బు వ్యాప్తి చెందకుండా చైనా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఇదిలా ఉంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు చైనా అధికారులు స్పందించారు. చైనాలో నమోదవుతోన్న న్యూమోనియా కేసుల్లో ఎలాంటి అసాధారణమైన లేదా కొత్త వ్యాధికారకాలను గుర్తించలేదని అధికారులు వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అడిగిన ప్రశ్నకు బదులుగా ఈ సమాధానం ఇచ్చారు. అక్టోబర్ నెల నుంచి చైనాలో చిన్నారుల్లో పెరుగులోన్న శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనీస్ నిఘా వ్యవస్థల నుంచి సేకరించిన డేటాను పర్యవేక్షిస్తోంది. అయితే మరింత సమాచారం కోసం చైనాను అధికారికంగా అభ్యర్థన చేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ బుధవారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాజాగా చైనా ఈ విషయాన్ని వెల్లడించింది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అండ్ బీజింగ్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ఔనూ తెలిపింది. అసాధారణమైన వ్యాధికారక లేదా అసాధారణమైన క్లినికల్ ప్రెజెంటేషన్‌లను గుర్తించలేదని చైనీస్ అధికారులు తెలిపారు. అయితే సాధారణ కారకాల వల్ల శ్వాసకోశ వ్యాధుల్లో పెరుగుదల ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. చైనాలో జరుగుతోన్న పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు, చైనాలోని అధికారులతో ఈ విషయమై ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్లు ఔనూ అధికారులు తెలిపారు. ఇదిలా ప్రస్తుతానిని చైనాకు వెళ్లే ప్రయాణికుల కోసం ఎలాంటి నిర్దిష్ట నిబంధనలు విధించలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అయితే శ్వాసకోస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతోన్న వారికి దూరంగా ఉండాలని, మాస్క్‌ను కచ్చితంగా వాడాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉంటే చైనాలో కోవిడ్ 19 వైరస్ వెలుగులోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తోన్న తరుణంలో ఇప్పుడీ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

## దినేశ్ కార్తీక్ జీవితం
# ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) వెటరన్ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌తో రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ సీజన్ ముందే తన నిర్ణయాన్ని వెల్లడించిన దినేశ్ కార్తీక్.. ఐపీఎల్‌లో ఆర్‌సీబీతో పాటు కేకేఆర్, ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్ జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. మొత్తం 257 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన దినేశ్ కార్తీక్ 26.32 సగటు, 135 స్ట్రైక్‌రేటుతో 4,842 పరుగులు చేశాడు. ఇందులో 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆర్‌సీబీ తరఫున 162 స్ట్రైక్‌రేటుతో 937 పరుగులు చేశాడు. ఫినిషర్‌గా సత్తా చాటిన డీకే 82 ఫోర్లు, 53 సిక్సర్లు సాధించాడు. ఇక దినేశ్ కార్తీక్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దినేశ్ కార్తీక్ రీఎంట్రీ ఇచ్చినట్లు ప్రపంచంలో మరే క్రికెటర్ కూడా కమ్ బ్యాక్ ఇవ్వలేదు. ధోనీ రాకతో టీమిండియా అవకాశాలు సన్నగిల్లగా.. వ్యక్తిగత జీవితంలో కట్టుకున్న భార్య, ప్రాణ స్నేహితుడు దారుణంగా మోసం చేశారు. దాంతో అతను పిచ్చోడిలా మారిపోయాడు. అయితే దీపిక్ పల్లికల్ అందించిన ప్రేమ అతన్న బౌన్స్ బ్యాక్ అయ్యేలా చేసింది. దినేశ్ కార్తీక్ టీమిండియా సెకండ్ వికెట్ కీపర్‌గా తమిళనాడు కెప్టెన్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న టైమ్‌లో అతని టీమ్‌మేట్ మురళీ విజయ్.. కార్తీక్ మొదటి భార్యతో ఎఫైర్ పెట్టుకున్నాడు. ఈ విషయం కార్తీక్‌కు తప్పా తమిళనాడు టీమ్ మొత్తానికి తెలుసు. ఒకరోజు అతని మొదటి భార్య ఈ విషయాన్ని కార్తీక్‌కు తెలియజేసింది. మురళీ విజయ్ కారణంగా గర్భం దాల్చినట్లు చెప్పి విడాకులు ఇవ్వాలని కోరింది. విడాకులు తీసుకున్న ఆమె మురళీ విజయ్‌తో సహజీవనం మొదలుపెట్టింది. ఆ టైమ్‌లో విజయ్.. సీఎస్‌కే, టీమిండియా ఓపెనర్‌గా రాణిస్తున్నాడు. ఈ ఊహించని పరిణామంతో దినేశ్ కార్తీక్ డిప్రెషన్‌కు లోనయ్యాడు. అతని ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. టీమిండియాలో చోటుతో పాటు తమిళనాడు కెప్టెన్సీ బాధ్యతలను కోల్పోయాడు. ఐపీఎల్‌లోనూ దారుణంగా విఫలమయ్యాడు. ఈ బాధలను భరించలేక ఆత్మహత్యాయత్నం చేశాడు. జిమ్‌కు వెళ్లడం మానేసాడు. ఈ విషయం తెలుసుకున్న దినేశ్ కార్తీక్ ట్రైనర్.. అతని ఇంటికెళ్లి వ్యక్తిగతంగా కలిసాడు. జీవితంపై ఆశలు పెంచి మళ్లీ ట్రైనింగ్ మొదలుపెట్టేలా చేసాడు. ట్రైనర్ సూచనలతో మళ్లీ జిమ్ చేయడం మొదలుపెట్టిన దినేశ్ కార్తీక్‌కు అక్కడే ట్రైనింగ్ తీసుకుంటున్న భారత స్క్వాష్ ప్లేయర్ దీపికా పల్లికల్ పరిచయమైంది. దినేశ్ కార్తీక్ కథను తెలుసుకొని పల్లికల్ చలించిపోయింది. ట్రైనర్‌తో కలిసి అతనికి కౌన్సిలింగ్ ఇవ్వడం మొదలుపెట్టింది. పల్లికల్ పరిచయం కార్తీక్ జీవితానికి ఊపిరి అయింది. దినేశ్ కార్తీక్‌ను దీపికా ఎంకరేజ్ చేయడంతో నెట్స్‌లో తీవ్రంగా శ్రమించిన అతను.. డొమెస్టిక్ మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. భారత జట్టుకు ఎంపికవ్వడంతో పాటు కేకేఆర్ కెప్టెన్సీ అందుకున్నాడు. దీపికా పల్లికల్‌ను పెళ్లి చేసుకున్న కొన్నాళ్లకు టీమిండియాలో అతని స్థానాన్ని రిషభ్ పంత్ భర్తీ చేసాడు. మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. 34 ఏళ్ల వయసులో అతని కెరీర్ చివరి దశకు చేరిందని భావించిన కార్తీక్.. కేకేఆర్ కెప్టెన్సీ వదిలేసాడు. రిటైర్మెంట్ ప్రకటించి కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడాలనుకున్నాడు. కానీ పల్లికల్ అప్పటికే గర్భవతి. మధ్యలో కామెంటేటర్‌గా అవతారమెత్తాడు. ఈ జంటకు కవల పిల్లలు జన్మించారు. దినేశ్ కార్తీక్‌కు సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ నుంచి కాల్ వచ్చింది. ధోనీ వారసుడిగా తీసుకోవాలనుకుంటున్నామని ఆయన కార్తీక్‌కు తెలిపాడు. అయితే వేలంలో అనూహ్యంగా చెన్నైతో పోటీపడ్డ ఆర్‌సీబీ కార్తీక్‌ను సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో కార్తీక్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఫినిషర్‌గా కార్తీక్ 2.%శీ%ను తలపించాడు. ఈ ప్రదర్శనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన టీ20 ప్రపంచకప్ 2022 ఆడాడు. గత సీజన్‌లో కార్తీక్ విఫలమైనా ఈ సీజన్‌లో సత్తా చాటాడు.

## అంబటి రాయుడిపై
# ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫైర్!

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 4 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. అసలే తమ అభిమాన జట్టు ఓడిపోయిందనే బాధలో ఉన్న ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు రాయుడు మాటలు మరింత కోపాన్ని తెప్పించాయి. దాంతో సోషల్ మీడియా వేదికగా ఈ స్టార్ ఆటగాడిని ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఏకీపారేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోల్ చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. అసాధారణ విజయంతో పాటు ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకుంది. వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి అసాధ్యమనుకున్న ప్లే ఆఫ్స్ బెర్త్‌ను సుసాధ్యం చేసుకుంది. దాంతో ఆర్‌సీబీ ఆటగాళ్లతో పాటు అభిమానులు తెగ సంబరాలు చేసుకున్నారు. చెన్నై ఓడిపోయిందనే బాధ ఒకవైపు.. ఆర్‌సీబీ సంబరాలు మరోవైపు రాయుడికి ఆగ్రహాన్ని తెప్పించాయి. అప్పుడే ఆర్‌సీబీ విజయాన్ని రాయుడు ఎగతాళి చేస్తూ మాట్లాడాడు. అంతేకాకుండా ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడాలని కోరుకున్నాడు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలను గెలవలేరని, కీలక మ్యాచ్‌ల్లో విజయం సాధించాలని ఎద్దేవా చేశాడు. 'సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలు గెలవలేరు. టైటిల్ సాధించాలంటే ప్లేఆఫ్స్‌లో బాగా ఆడాలి. కీలక మ్యాచ్‌లు గెలవాలి' అని రాయుడు అన్నాడు. ఈ వ్యాఖ్యలు ఆర్‌సీబీ అభిమానులు తీవ్రంగా బాధించాయి. రాయుడు అంతర్జాతీయ క్రికెటర్ ఎలా అయ్యాడో? అర్థం కావడం లేదని, అతను ఇంకా చిన్న పిల్లాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడుతున్నారు.

## ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ
# సత్తా చాటడం కీలకం



ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్దమైంది. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగే క్వాలిఫయర్-2లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ఓవైపు కేకేఆర్‌తో క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలవ్వగా.. మరోవైపు రాజస్థాన్ రాయల్స్.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీని ఓడించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. అంతేకాకుండా స్పిన్‌కు అనుకూలంగా ఉండే చెపాక్ మైదానానికి తగ్గట్లుగా రాజస్థాన్ రాయల్స్‌లో అద్భుత స్పిన్నర్లు ఉన్నారు. లోకల్ భాయ్ అశ్విన్‌తో పాటు యుజ్వేంద్ర చాహల్‌ను ఎదుర్కోవడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ ఛాలెంజ్. ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్థాయికి మించిన ప్రదర్శన చేయాలి. ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సత్తా చాటడం కీలకం. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లలో ఈ ఇద్దరే కీలక పాత్ర పోషించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో రికార్డ్ విజయాలు అందించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ట్రావిస్ హెడ్(533, అభిషేక్ శర్మలే(470) టాప్ స్కోరర్లుగా కొనసాగుతున్నారు. చాహల్, బౌల్ట్, అశ్విన్ వంటి ప్రమాదకర బౌలర్లను ఎదుర్కొని భారీ స్కోర్ చేయాలంటే ఈ ఓపెనింగ్ జోడీ రాణించాల్సిందే. ఈ ఇద్దరితో పాటు హెన్రీచ్ క్లాసెన్(413) సత్తా చాటితే సన్‌రైజర్స్‌కు తిరుగు ఉండదు. రాహుల్ త్రిపాఠి, నితీష్ కుమార్ రెడ్డిలు తమ జోరును కొనసాగించాల్సి ఉంది. నితీష్ కుమార్ రెడ్డి రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 76లి పరుగులతో సత్తా చాటాడు. మరోసారి అతను అదే తరహా ప్రదర్శన కొనసాగిస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌లో ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ రాణిస్తున్నా ఇతర బౌలర్లను నుంచి సహకారం లభించడం లేదు. వానిందు హసరంగా స్థానంలో జట్టులోకి వచ్చిన విజయకాంత్ వియాస్కంత్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. అతని స్థానంలో గ్లేన్ ఫిలిప్స్‌ను తీసుకోవడం ఉత్తమం. సన్వీర్ సింగ్‌కు బదులు జయదేవ్ ఉనాద్కత్‌ను ఆడిస్తే బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ బలం పెరుగుతోంది. పవర్ ప్లేలోనే రాజస్థాన్ రాయల్స్ డేంజరస్ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లను ఔట్ చేస్తే మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉన్న నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగడం చాలా ముఖ్యం.

## హార్దిక్, నటాషాల
# మధ్య విభేదాలు!

హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇక హార్దిక్ పాండ్యా క్రికెట్ కెరీర్‌లో ఇది చెత్త కాలమని కూడా చెప్పవచ్చు. ముంబై ఇండియన్స్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి హార్దిక్ పాండ్యా ఏదో ఒక కారణంతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఐపీఎల్‌లో అతను మంచి ప్రదర్శన చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. ఐదుసార్లు టైటిల్ నెగ్గిన ముంబై ఇండియన్స్ జట్టు లీగ్ రౌండ్ లోనే ముగించాల్సి వచ్చింది. ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్ పాండ్యాకు వైస్ కెప్టెన్సీ దక్కింది. అతని నుంచి మంచి ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నాను. ఇవన్నీ ఇలా ఉండగా ఇప్పుడు హార్దిక్ పాండ్యా వ్యక్తిగత జీవితంలోను సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. భార్య నటాషా స్టాంకోవిచ్ తో హార్దిక్‌కు విభేదాలు తలెత్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ విడిపోయారని నెట్టింట ఊహాగానాలు వినిపిస్తున్నాయి. క్రికెట్‌లో ఎక్కువగా మాట్లాడుకునే జంట హార్దిక్-నటాషా. ఈ జంట ప్రతి క్షణాన్ని సోషల్ మీడియాలో అప్‌డేట్ చేసుకోవడం అభిమానులు చూశారు. ఇద్దరూ 2020లో పెళ్లి చేసుకున్నారు. పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఉన్నట్లుండి వీరి రిలేషన్ షిప్ పై ఒక్కసారిగా రూమర్స్ వస్తున్నాయి. ఐపీఎల్ 2024 సీజన్ మొత్తంలో నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యాకు ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ ఉన్నప్పటికీ, నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యా బ్యాడ్ టైమ్‌లో ఉన్నప్పుడు, అతనికి సపోర్టు ఇవ్వడానికి నటాషా ఎందుకు మైదానంలోకి రావడం లేదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ఇక మార్చి 4 నటాషా పుట్టినరోజు. అప్పుడు హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలోనూ తన భార్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. దీంతో ఈ బ్రేకప్ రూమర్స్ కు మరింత బలం చేకూరింది. మరోవైపు, నటాషా తన ఇన్‌స్టాగ్రామ్ బయో నుండి పాండ్యా అనే ఇంటిపేరును తొలగించింది. అలాగే గత కొన్ని రోజులుగా హార్దిక్‌తో ఉన్న ఫోటోలను అసలు షేర్ చేసుకోవడం లేదు.

# దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త రికార్డులు
## గరిష్టస్థాయికి చేరుకున్న సూచీలు



**ముంబై,మే23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కొత్త రికార్డులను నెలకొల్పాయి. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత దూసుకుపోయాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ జీవనకాల గరిష్ఠాలను తాకాయి. అదే సమయంలో సెన్సెక్స్ తొలిసారిగా 74,253 పాయింట్లు, నిఫ్టీ 22,950 పాయింట్ల ఎగువన ముగిశాయి. కేంద్రానికి అంచనాలకు మించి రిజర్వ్ బ్యాంక్ డివిడెండ్ ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గతంలో ఎన్నడూ లేని విధంగా 2.11లక్షల కోట్లను చెల్లించేందుకు ఆమోదముద్ర వేసింది. దాంతో సూచీలు పరుగులు తీశాయని.. అదే సమయంలో ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగుతూ వస్తున్నారు. తాజాగా దేశీయ మదుపరులతో పోలిస్తే మళ్లీ వారే కొనుగోళ్లకు కారణమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు హెచ్‌ఎస్‌బీసీ వెలువరించిన డేటా సైతం సూచీల పరుగుకు మరో కారణమని పేర్కొంటున్నారు. క్రిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,253.53 పాయింట్ల వద్ద ఎ÷-లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ దూసుకెళ్లింది. ఇంట్రాడేలో 75,499.91 పాయింట్లకు పెరిగి.. జీవకాల గరిష్ఠానికి చేరుకున్నది. చివరకు 1,196.98 పాయింట్ల లాభంతో 75,418.04 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఆల్‌టైమ్ హైకి చేరుకోవడంతో పాటు రికార్డు స్థాయిలో ముగిసింది. చివరకు 369.85 పాయింట్లు పెరిగి.. 22,967.65 వద్ద స్థిరపడింది. దాదాపు 1577 షేర్లు పురోగ మించగా.. 1761 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, ఎంఅండ్‌ఎం, యాక్సిస్ బ్యాంక్, ఐచర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి. సన్ ఫార్మా, పవర్ గ్రిడ్ కార్ప్, హిందాల్కో, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగాయి. మెటల్, ఫార్మా మినహా, ఇతర అన్ని రంగాల సూచీలు ఆటో, బ్యాంక్ క్యాపిటల్ గూడ్స్ 2శాతం చొప్పున పెరిగాయి.

## మార్కెట్ అంచనాలు బ్రేక్.. జియో మార్చి త్రైమాసికం
# నికర లాభంలో 13 శాతం గ్రోత్..!



దేశంలోకెల్లా అతిపెద్ద టెలికం సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్.. 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో రూ.5,337 కోట్ల నికర లాభం గడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 13 శాతం ఎక్కువ. నికర లాభంలో మార్కెట్ వర్గాల అంచనాలను బ్రేక్ చేసింది. మార్కెట్ వర్గాలు.. రిలయన్స్ జియో రూ.5330 కోట్ల నికర లాభం గడిస్తుందని అంచనా వేశాయి. అయితే ఆదాయం రూ.26 వేల కోట్లు ఉంటుందని భావించినా రూ.25,959 కోట్లకు పరిమితమైంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ జియో నికర లాభం రూ.4,717 కోట్లు. గత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంతో పోలిస్తే చివరి త్రైమాసికంలో రిలయన్స్ జియో నికర లాభం 2.4 శాతం పెరిగింది. మరోవైపు 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రిలయన్స్ జియో ఆపరేషన్ల ద్వారా సంపాదించిన ఆదాయం 11 శాతం పెరిగింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.23,394 కోట్ల ఆదాయం లభించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.25,368 కోట్లతో 2.3 శాతం గ్రోత్ నమోదు చేసుకున్నది. జియో నిర్వహణ లాభం మార్చి త్రైమాసికంలో 26.3 శాతం పెరిగింది. నికర లాభం మార్చి 17.5 శాతంగా నమోదైంది.

## జనరేటివ్ ఏఐ కోసం కాగ్నిజెంట్-మైక్రోసాఫ్ట్
# మధ్య సహకార ఒప్పందం..!




టెక్నాలజీ రంగంలో సంచలన మార్పులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేంద్రం అవుతున్నది. ఓపెన్ ఏఐ ఆధ్వర్యంలో వచ్చిన ఏఐ చాట్‌బోట్ చాట్‌జీపీటీతో అన్ని టెక్నాలజీ సంస్థలు దానిపై దృష్టిని కేంద్రీకరించాయి. తాజాగా అమెరికా ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్.. జనరేటివ్ ఏఐ, కోపైలట్స్ టూల్స్ అభివృద్ధిపై మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్‌తో భాగస్వామ్యాన్ని విస్తరిస్తామని తెలిపింది. జనరేటివ్ ఏఐ, కోపైలట్ టూల్స్ వినియోగంలో రెండు సంస్థల ఉద్యోగుల మధ్య అనుభవాలను పెంపొందిస్తామని, తద్వారా ఇండస్ట్రీలోనే ఇన్నోవేషన్ వేగవంతం చేస్తామని తెలిపింది. వ్యూహాత్మక వ్యాపార పరివర్తనకు వాస్తవ రూపం ఇచ్చేందుకు క్లయింట్ల సేవల్లో జనరేటివ్ ఏఐ ఆపరేషనలైజ్ చేయడానికి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సర్వీసుల్లో ఉద్యోగులకు చేయూతనిచ్చేందుకు మైక్రోసాఫ్ట్ కో-పైలట్, కాగ్నిజెంట్ అడ్వైజరీ మధ్య భాగస్వామ్య ఒప్పందం ఉపకరిస్తుందని తెలిపింది. ఇందుకోసం లక్ష కోట్ల డాలర్ల నిధులు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ రెండు సంస్థల మధ్య భాగస్వామ్య ఒప్పందంతో భారత్‌కు కూడా లబ్ధి చేకూరుతుందని వెల్లడించింది. 2025 నాటికి భారత్ జీడీపీలో ఏఐ వాటా 450-500 బిలియన్ డాలర్లకు చేరుతుందని తెలిపింది. ఇది ఐదు లక్షల కోట్ల డాలర్ల అమెరికా జీడీపీ లక్ష్యంలో పది శాతం అని వివరించింది. రెండు సంస్థల మధ్య భాగస్వామ్యం ప్రకారం తన అసోసియేట్స్ కోసం 25 వేల మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ సీట్లను కాగ్నిజెంట్ కొనుగోలు చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తమ 2000 క్లయింట్లకు సేవలందించేందుకు మైకోసాఫ్ట్ 365 కోపైలట్‌లో పని చేసేందుకు 500 సేల్స్ కోపైలట్ సీట్లు, 500 సర్వీసెస్ కోపైలట్ సీట్లను నియమిస్తుంది.

## జూన్‌లో ఐటెల్ ఎంట్రీ లెవల్ స్మార్ట్ ఫోన్
# ఐటెల్ ఎస్24.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఎస్24 ఫోన్‌ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. గత నెలలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరించారు. 108-మెగా పిక్సెల్ సెన్సర్ ప్రైమరీ సెన్సర్‌తో వస్తోంది. జూన్ నెలలో భారత్ మార్కెట్లో ఐటెల్ ఎస్24 ఫోన్ ఆవిష్కరిస్తారని సమాచారం. ఈ ఫోన్ ధర రూ.10 వేల లోపు ఉంటుందని భావిస్తున్నారు. ఐటెల్ ఎస్24 ఫోన్ కొనుగోలు చేసిన వారికి లాంచ్ డే ఆఫర్ కింద ఐటెల్ ఐకాన్ స్మార్ట్ వాచ్ ఫ్రీగా అందజేస్తారు. ఈ వాచ్ ధర రూ.2,095 ఉంటుందని భావిస్తున్నారు. మీడియాటెక్ హెలియో జీ91 ఎస్వోసీ చిప్ సెట్ ఉంటది. కలర్ చేంజింగ్ బ్యాక్ ప్యానల్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఐటెల్ ఎస్24 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. మూడు కలర్ ఆప్షన్లు %-% కోస్ట్ లైన్ బ్లూ, డాన్ వైట్, స్టారీ బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటది. మీడియాటెక్ హెలియో జీ91 చిప్ సెట్, 18 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.6 అంగుళాల హెచ్డీం (1,612%ఇ% 720 పిక్సెల్స్ రిజొల్యూషన్) డిస్ ప్లే, 8-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్) మద్దతుతో 108-మెగా పిక్సెల్ శాంసంగ్ ఐసోసెల్ హెచ్ఎం6 సెన్సర్, 3ఎక్స్ ఇన్ సెన్సర్ జూమ్, క్యూవీజీఏ డెప్త్ సెన్సర్ ఉంటాయి.

# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం



బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్ల ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్.

ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి – భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు…' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్… కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.

# కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా



మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్ చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.

# లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య




ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ మీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్




జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్,, ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్



మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

# రాజమౌళి- మహేశ్‌బాబు కాంబినేషన్

## సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం



నిర్మాత కె.ఎల్ నారాయణ రాజమౌళిదర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా 'ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హలో బ్రదర్', 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు', 'సంతోషం' వంటి హిట్ చిత్రాలను నిర్మించిన ఆయన సుదీర్ఘ విరామం తర్వాత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఓ సందర్భంలో మహేష్, రాజమౌళి కలయికలో భారీ బ్జడెట్ చిత్రం చేయబోతున్నాం అని వెల్లడించారు కానీ అంతకుమించి ఆ సినిమా గురించి ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా ఆయన ఓ వేదికపై రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని నిర్మాత కె.ఎల్. నారాయణ అన్నారు. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని వాళ్లే స్వయంగా ప్రకటించి, పనిపై ఉన్న నిబద్ధతను చాటారని కొనియాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్మాతగా విరామం తీసుకోలేదన్నారు. రాజమౌళి– మహేశ్ బాబు కాంబినేషన్ సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం. ఇప్పుడు వాళ్లిద్దరి క్రేజ్ మరో స్థాయిలో ఉంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు సినిమా చేస్తున్నారు. నేను చెప్పకపోయినా 'దుర్గా ఆర్ట్స్ బ్యానర్'లో మూవీ తీయనున్నట్లు వాళ్లే ప్రకటించారు. అందుకు వాళ్లకి కృతజ్ఞుడిని. రాజమౌళికి హాలీవుడ్ నుంచీ ఆఫర్లు వచ్చాయి. వాటిని కాదనుకుని నా కోసం సినిమా చేస్తున్నారు. రెండు నెలల నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నిర్మాతలు కథా చర్చల్లో పాల్గొనరు అనే మాట ఇండస్ట్రీలో ఎక్కువ వినిపిస్తుంటుంది.

# ఓటీటీలోకి విశాల్ రత్నం మూవీ




తమిళ నటుడు విశాల్ చాలా రోజులు తర్వాత 'రత్నం' అంటూ ఊరమాస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సింగం చిత్రాల ఫేమ్ హరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 26న విడుదల చేయగా.. బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయం అందుకుంది. అయితే ఈ చిత్రం విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది.

ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com